RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సీ ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 29 పేజీలు: 08 ఆదివారం 13 జులై 2025



## తెలంగాణ మోడల్ దేశానికే ఆదర్శం

### - బీసీ రిజర్వేషన్లపై సీఎం రేవంత్

ప్రజా గొంతుక డెస్క్ వందేళ్ల బీసీల ఆకాంక్షను రాహుల్ గాంధీ, ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నెరవేర్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీసీ రిజర్వేషన్లు గొప్ప కార్యక్రమం అన్నారు.రిజర్వేషన్లపై ఎవరైనా కోర్టుకు వెళ్తే వాదించడానికి ఢిల్లీ నుంచి ఉద్దండులైన న్యాయవాదులను వాదనల కోసం నియమిస్తా. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కాగితం పెట్టిన వాళ్ళని, కాగితం పెట్టించిన వాళ్లను సామాజిక బహిష్కరణ చేస్తామని ప్రకటించండి. 42శాతం బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ఎంపీలతో పాటు ఇండియా కూటమి ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తాం. అన్ని రాష్ట్రాల్లో రిజర్వేషన్లు అమలైతేనే నిజమైన విజయం. 2029 ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లే ప్రధాన జెండా కావాలి" అని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు.

## కాళేశ్వరంపై కావాలనే దుష్ప్రచారం

### కేసీఆర్‌కు పేరు వస్తుందనే కాళేశ్వరం నీళ్లు ఆపుతున్నరు



ప్రజా గొంతుక డెస్క్ కాళేశ్వరం కుంగిపోయిందని ఊరికే బద్నాం చేస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. కేసీఆర్‌కు పేరు వస్తుందనే కాళేశ్వరం నీళ్లను ఆపుతున్నారని విమర్శించారు.రంగనాయక్ సాగర్, కొండపోచమ్మ, మల్లన్నసాగర్ కాళేశ్వరంలో భాగం కావా? అని ప్రశ్నించారు. ఇవేం చూడకుండా కాళేశ్వరం కూలిపోతుందని అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరంపై అసెంబ్లీలో చర్చ పెడితే మీరేం చూశారో.. మేమేం చేశామో మాట్లాడుకుందామని కాంగ్రెస్ పార్టీకి సవాల్ విసిరారు




## ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.600 కోట్లు విడుదల

ప్రజా గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు గుడ్ న్యూస్ ప్రకటించింది. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం అదనంగా రూ.600 కోట్లను విడుదల చేసినట్లు ఉన్నత విద్యాశాఖ వెల్లడించింది.

## ఇండియన్ మార్కెట్‌లోకి టెస్లా

ప్రజా గొంతుక డెస్క్ ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా భారత్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది.దేశ ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూం ప్రారంభించనున్నట్లు తెలిసింది. జులై 15న టెస్లా భారత్‌లో తొలి షోరూంను అఫీషియల్‌గా లాంఛ్ చేయనున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇండియన్ మార్కెట్‌లోకి ఎంట్రీపై టెస్లా తాజాగా కీలక ప్రకటన చేసింది. ఈ మేరకు 'టెస్లా ఇండియా' పేరుతో ఎక్స్ ఖాతాను తెరిచింది. అందులో తొలి పోస్ట్‌గా 'కమింగ్ సూన్' అంటూ ఓ ఫొటోను డ్రాప్ చేసింది. ఈ ఏడాది జులైలో భారత విపణిలోకి అడుగుపెట్టనున్నట్లు అఫీషియల్‌గా ప్రకటించింది.




## తెలంగాణలో రెండురోజులు వానలు..



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో రాగల రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి జల్లులు కురిసే అవకాశాలున్నాయని, పలుచోట్ల బలమైన ఈదురుగాలులు వీచేందుకు అవకాశం ఉందని వివరించింది.

## బీఆర్ఎస్ నుంచి దెయ్యాలు పోయాయా?



ప్రజా గొంతుక డెస్క్ బీఆర్ఎస్ నుంచి దెయ్యాలు పోయాయా? ఉన్నాయా చెప్పాలనిటీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నిలదీశారు. తాము బీసీ రిజర్వేషన్లు తెస్తే కవిత రంగులు పూసుకొని తీన్మార్ డ్యాన్సులు చేస్తోందని సెటైర్లు గుప్పించారు. బీఆర్ఎస్ హయాంలో సామాజిక తెలంగాణ రాలేదన్న కవిత ఆ పార్టీకి రాజీనామా ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. కవిత తీరును చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రంగులు, వేషాలు మార్చినంత మాత్రాన పిల్లి, పులి కాలేదని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.బీసీ రిజర్వేషన్లపై కవిత సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందని మహేష్ కుమార్ గౌడ్ సెటైర్లు గుప్పించారు.



## మన దేశ శక్తులు అవే

ప్రజా గొంతుక డెస్క్ ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతూ 'మీరు నూతన ప్రయాణం సాగిస్తున్న తరుణంలో మిమ్మల్ని అభినందిస్తున్నాను. భారతదేశానికి రెండు శక్తులు ఉన్నాయని ప్రపంచం భావిస్తోంది. అవి ఇక్కడి జనాభా, ప్రజాస్వామ్యం. నేను ఇటీవలే ఐదు దేశాల పర్యటన నుండి తిరిగి వచ్చాను. ఈ సందర్భంగా ఇతర దేశాలతో మనం చేసుకున్న ఒప్పందాలు ఖచ్చితంగా మన యువతకు ప్రయోజనం చేకూరుస్తాయి' అని ప్రధాని పేర్కొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 13 జులై 2025

# అరుదైన పాము

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



మన భూమి మీద కొన్ని వేల రకాల పాములు ఉన్నాయి. వాటిలో కొన్ని హానికరమైనవి..మరికొన్ని హాని చేయని పాములున్నాయి. కాని కోట్ల రూపాయల విలువ చేసే పాము కూడా ఉందని చాలా మందికి తెలియదు. తాజాగా మన దగ్గరే ఒక దాన్ని సీక్రెట్‌గా అమ్ముతుంటే పట్టుకున్నారు.కోణాల, ఎలుక లాంటి ముఖం. చాలా పొడవుగా లేకపోయినా, దాని శరీరం మొత్తం మెరిసే ఎర్రటి పొలుసులతో కప్పబడి ఉంటుంది. ఈ పామును రెడ్ సాండ్ బోవా అని పిలుస్తారని స్నేక్స్ ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు.ఇప్పటివరకు అది సరైనదే. కానీ ఈసారి రెండు ముఖాలు కలిగిన ఈ పాముకి సంబంధించిన మరో నిజం చాలా మందికి తెలియదు. అది తెలిస్తే ఔరా అని ఆశ్చర్యపోతారు.ఈ పామును చైనా, సౌదీ అరేబియా ఇతర విదేశీ మార్కెట్లలో అధిక ధరలకు అమ్ముతారు. ఈ దేశాలలో అలాగే భారతదేశంలోని అనేక ప్రాంతాలలో ఈ పామును దాని నుండి ఔషధం తయారు చేయడానికి బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతారు. ఈ పామును తాంత్రిక ఆచారాలకు కూడా ఉపయోగిస్తారు.రీసెంట్‌గా మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లోని మాన్పూర్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో పోలీసులు అరుదైన రక్షిత జాతి ఎర్ర సాండ్ బోవా పామును స్వాధీనం చేసుకున్నారు. ఈ పామును చక్లాన్ లేదా రెండు తలల పాము అని కూడా పిలుస్తారు. అంతర్జాతీయ మార్కెట్లో ఈ పాము ధర 1 కోటి నుండి 25 కోట్ల రూపాయల మధ్య ఉంటుందని చెబుతున్నారు.గత శుక్రవారం ధార్ జిల్లాలోని లెబాద్ బైపాస్ సమీపంలోని చినార్ గ్రీన్ కాలనీ గేట్ సమీపంలో పోలీసులు దాడి చేశారు. రెండు తలల పామును అధిక ధరకు అమ్మేందుకు కొంతమంది అనుమానాస్పద వ్యక్తులు వేచి ఉన్నట్లు మాన్పూర్ పోలీసులకు సమాచారం అందింది. వెంటనే చర్యలు తీసుకున్న తర్వాత, పోలీసు బృందం సంఘటనా స్థలానికి చేరుకుని నలుగురు నిందితులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.అరెస్టయిన వారి నుండి పోలీసులు ఒక రెడ్ సాండ్ బోవా పాము, ఎలక్ట్రానిక్ తూకం యంత్రం, ఇంచ్ టేప్, సిరంజి , పైపును స్వాధీనం చేసుకున్నారు. మాన్పూర్ %u×% లోకేంద్ర సింగ్ హిహోర్ ప్రకారం ఈ పాము పూర్తిగా రక్షిత జాతి , దాని వ్యాపారం పూర్తిగా నిషేధించబడింది. నిందితులు దీనిని దాదాపు రూ.1.5 కోట్లకు విక్రయించాలని ప్లాన్ చేస్తున్నారు. పామును ఒక సంచిలో దాచిపెట్టి, దాని బరువును ప్రత్యేక పరికరాలతో కొలుస్తున్నారు.పోలీసుల ప్రకారం ఈ ముఠా పామును అక్రమంగా రవాణా చేసి చైనా, సౌదీ అరేబియా , ఇతర విదేశీ మార్కెట్లలో అధిక ధరకు విక్రయించాలని ప్లాన్ చేస్తోంది. ఇటీవల ఇలాంటి సంఘటనలో, ఉత్తరాఖండ్ పోలీసులు డెహ్రాడూన్‌లో అంతర్జాతీయ జంతు అక్రమ రవాణా ముఠా లాడ్వా ముఠాకు చెందిన ముగ్గురు సభ్యులను అరెస్టు చేశారు. వారి నుండి ఒక ప్రత్యక్ష రెండు తలల పామును స్వాధీనం చేసుకున్నారు, దీనిని తాంత్రిక ఆచారాల కోసం విక్రయించాలని ప్లాన్ చేశారు.ఈ పాము మానవులకు హానికరం చేయదని పాము నిపుణుడు మహాదేవ్ పటేల్ అన్నారు. ఇది సాధారణంగా ఎలుకలు, కీటకాలు లేదా చిన్న పాములు వంటి చిన్న జంతువులను తినడం ద్వారా మనుగడ సాగిస్తుంది. దీని తోక నోటి ఆకారంలో ఉంటుంది, అందుకే దీనిని రెండు తలల పాము అని పిలుస్తారు. ఈ లక్షణం దీనిని అరుదుగా తాంత్రికులకు ఆకర్షణీయంగా చేస్తుంది. అయితే ఈ పాము వ్యాపారం వన్యప్రాణుల రక్షణ చట్టం ప్రకారం పూర్తిగా చట్టవిరుద్ధం. అయినప్పటికీ దాని భారీ అంతర్జాతీయ డిమాండ్ , ధర కారణంగా, అక్రమ రవాణాదారులు దానిని చట్టవిరుద్ధంగా పట్టుకుని విక్రయించడానికి ప్రయత్నిస్తారు.ఇటువంటి కార్యకలాపాలు ఎక్కడైనా కనిపిస్తే వారు వెంటనే పోలీసులకు లేదా అటవీ శాఖకు తెలియజేయాలని సాధారణ ప్రజలకు విజ్ఞప్తి చేయబడింది. అటువంటి అరుదైన జంతువులను సంరక్షించడం మన బాధ్యత, ఎందుకంటే వాటి ఉనికి మన జీవవైవిధ్యానికి చాలా ముఖ్యమైనది.



# రైతు కష్టం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

రైతు తన పేరు
కష్టపడటం తన తీరు
పంట పొలాలే తన ఊరు
కష్టాలు, కరువులతోనే తన పోరు
కూడా పెట్టుకోవాలనే ఆలోచన తనకు లేదు
శ్వాస ఉన్నంతవరకు కూడు పెట్టాలని ఆశతోనే తను బ్రతుకుతున్నాడు
నాలుగు గింజలు తింటే కడుపు నిండుతుంది అనుకునేవాడు మనిషి...
అదే నాలుగు గింజలు పొలంలో జల్లితే నలుగురి కడుపు నిండుతుంది అనుకునే వాడే...రైతు
తన కష్టానికి జీతం నిర్ణయించుకోలేని...
శ్రమకు రేటు కట్టుకోలేని
ఒకే ఒక్క నిత్య ఉద్యోగి రైతు మాత్రమే
అందరూ అనుకున్నట్టు
రైతు చేసేది వ్యవసాయం కాదు
ఈ వ్యవస్థకు సాయం
ఎద్దు ఏడిస్తే వ్యవసాయం లేదు
రైతు ఏడిస్తే ఈ వ్యవస్థ లేదు
రైతుకు చేయూతనిద్దాం.
రైతును ఆదుకుందాం.

బత్తుల వెంకటేశ్వర్లు
9346505167

## పొదెం వీరయ్య కి శుభాకాంక్షలు తెలియజేసిన.నల్లపు దుర్గాప్రసాద్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. ఏఐసీసీ సభ్యులు పొదెం వీరయ్య అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టి ఒక సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.ఈ ఒక సంవత్సర కాలంలో, ఎన్నో ప్రతిష్టాత్మక నిర్ణయాలను తీసుకుని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తూ రాష్ట్ర ప్రగతికి పదానికి ఆయన కృషి ఎంతో అభినందనీయమని తెలియజేశారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటాలాడుతున్నడెరీ టెచ్ ఐస్ క్రీమ్ ఫ్యాక్టరీ సీజ్ చేసినఫుడ్‌సేఫ్టీ అధికారులు


(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నల్లగొండ జిల్లా బ్యూరో:జులై:12



రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ అధికారి జ్యోతిర్మయి ఆదేశాలతో ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి, శివారెడ్డి బృందం ఐస్ ఫ్యాక్టరీ లో ఆకస్మిక తనిఖీలు... నల్లగొండ రాఖీల్స్ కాలనీ రోడ్ నెంబర్ 4 లో నిర్వహిస్తున్న ఐస్ క్రీం ఫ్యాక్టరీ లో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహణ...మ్యానుఫ్యాక్చరింగ్ తేదీలు లేకుండా మరియు రసాయనాలు, సింథటిక్ ఆహారపు రంగు కలిపి ఐస్క్రీమ్ తయారుచేస్తున్నట్లు గుర్తించిన అధికారులు...అపరిశుభ్రమైన వాతావరణంలో వీటిని తయారుచేస్తున్న యాజమాన్యానికి ఫ్యాక్టరీ సీజ్ చేసి నోటీసులు జారి...దాదాపు 3 లక్షల విలువ చేసే ఐస్ క్రీమ్ ఇతర సామాగ్రిలు స్వాధీన పరుచుకున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు...ప్రజల ఆరోగ్యాలకు హాని కలిగించే ఎటువంటి కల్తి మరియు రసాయనాల వాడకాలు చేయడం నిషేధమని ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి హెచ్చరిక జారీ...హర్షం వ్యక్తపరుస్తున్న ఫుడ్ ప్రేమికులు...ఇలాంటి రసాయనాలు వాడిన ఐస్ క్రీమ్‌లను తినడం వల్ల గొంతు, అజీర్తి సమస్యలు తలెత్తుతాయని, ప్రాణాంతక హాని జరుగుతుందని చెబుతున్న వైద్యులు...రసాయనాలు కలిపిన ఐస్ క్రీమ్లు తినేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సలహాలు... ఐస్ ఫ్యాక్టరీ సీజ్ చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన నలగొండ పట్టణ ప్రజలు...అదే విధంగా సీజ్ చేసిన ఐస్ క్రీమ్ డబ్బాలను వెంటనే ప్రజల సమక్షంలో స్థానిక డంపింగ్ యార్డ్ లో ఖననం చేయాలని పలువురు ప్రజా సంఘాల డిమాండ్...

## పాలాభిషేకంతో సీఎం రేవంత్‌కు కృతజ్ఞతలు

బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌పై ప్రభుత్వం నిర్ణయానికి స్పందన శంషాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం చిత్రపటానికి పాలాభిషేకం ప్రజా గొంతుక /శంషాబాద్:



తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై కృతజ్ఞతల వెల్లువ కొనసాగుతోంది. శంషాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని గడ్డం శేఖర్ యాదవ్, సంజయ్ యాదవ్ నేతృత్వంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు చేపట్టారు. రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జలెపల్లి నరేంద్ర, జడ్పీటీసీ అభ్యర్థి గడ్డం విజయ్ శేఖర్, బొబ్బిలి శేఖర్ ముదిరాజ్, సులోచన, కౌన్సిలర్లు బండి శ్రీకాంత్, మక్కూరు శ్రీకాంత్ యాదవ్, తాజ్ బాబా, సర్పంచులు రమేశ్ యాదవ్, జగన్నాధం, నజీర్ భాయ్, నర్సింగ్ రావు, రవీందర్ నాయక్, శ్రీధర్, రవి నాయక్ పాల్గొన్నారు.కార్యకర్తలు, సంఘాల ప్రతినిధుల మద్దతు,కార్యక్రమంలో గన్ని భాయ్, ఉమా, చందు యాదవ్, అఫ్రోజ్, గజ్జెల కృష్ణ ముదిరాజ్, నరసింహ ముదిరాజ్, జొన్నాడ రఘు, బిర్లా కృష్ణ, యాది, సత్యం ముదిరాజ్, లింగం గౌడ్, నిరటి నరసింహ, ప్రవీణ్, సురేందర్, సిద్ధులు, కుమార్, శేఖర్, దేవేందర్, రాకేష్, కిరణ్ గౌడ్, ప్రభాకర్, పాండు, నగేశ్, శ్రీనాథ్, ఇమ్రాన్, ప్రభు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐకు చెందిన పలువురు కార్యకర్తలు, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు మద్దతు తెలిపారు.నినాదాలతో హోరెత్తించిన కార్యక్రమం“బీసీలకు న్యాయం చేసిన రేవంత్‌కు ధన్యవాదాలు”, “బీసీల అధికారం బహుజన ఆకాంక్ష” వంటి నినాదాలతో కార్యక్రమ ప్రాంగణం మార్మోగింది.ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం బీసీల హక్కులకు మూలస్తంభంగా నిలుస్తుందని పాల్గొన్న ప్రతినిధులు పేర్కొన్నారు. రిజర్వేషన్లు సామాజిక న్యాయానికి దిక్సూచి అవుతాయని అభిప్రాయపడ్డారు.



## సీఎం రిలీఫ్‌ఫండ్‌చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గం భద్రాచల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు బత్తుల.సమత 20,000రూ,లు భద్రాచలం మండలం,చెందిన వారికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా చెక్కులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎడారిలో ఒంటరి పయనం...!!

బీఆర్ఎస్ నేతల మౌనదౌత్యం మధ్య%ా% ఎమ్మెల్సీ కవిత పర్యటనషాద్‌నగర్‌లో బలమైన పార్టీ బలం లేకుండా ఖాళీ సభలతో దిక్కులేదు పరిస్థితి 'కవితక్క'కు పార్టీ నేతల అసహకారం %-% కార్యకర్తలే ఆదరణగా నిలిచిన దృశ్యం కేశంపేట మండలంలోనూ అదే గమనిక %-% స్వాగతం చెప్పడానికి నాయకులే గైరు హైదరాబాద్, జూలై 12 (ప్రజా గొంతుక)




ఒకప్పుడు జ్వలించిపోయిన జాగృతి ఆత్మ, ప్రజల గుండెల్లో రాజసం చూపించిన "కవితక్క" ఇప్పుడు అదే ప్రజల నడుమ ఎడారి పయనాన్ని చేస్తోంది. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గత రెండు రోజులుగా రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలో పర్యటించినా%ా% బీఆర్ఎస్ శ్రేణుల విస్మరణ తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పూర్వ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారాలపట్టిగా సుదీర్ఘంగా బీఆర్ఎస్ కార్యకలాపాల్లో పాలు పంచుకుంటూ వచ్చిన కవితకు%ా% తాజాగా జరిగిన షాద్‌నగర్ పర్యటనలో స్థానిక నేతల నుంచి కనీస హాజరైనా లేకపోవడం రాజకీయంగా గంభీర చర్చలకు దారితీస్తోంది.పరిస్థితి ఇది అయితే, సందేశం ఏంటి..? కేశంపేట మండలంలోని వేములనర్వ, కాకునూరు గ్రామాల్లో కవిత పర్యటించగా%ా% మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి వంటి ప్రముఖులు కనబడకపోవడమే కాక, జిల్లా స్థాయి ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొనకపోవడాన్ని ప్రజలు గమనించారు. కేవలం జాగృతి కార్యకర్తలు, కొంతమంది అభిమానులు మాత్రమే ఆమె వెంట పయనించారు.ఒకానొక కాలంలో అధికారం ఉన్నప్పుడు నాయకత్వం ఎలా ఉండేది, ఇప్పుడు అధికారం లేకపోతే ఎలా మారిపోతుందో ప్రత్యక్షంగా చూసిన సంఘటన ఇది. "ఒకే రోజుల్లో పూలతో స్వాగతించేవాళ్లు, ఈ రోజుల్లో చూపులకూ దూరమవుతున్నారా?" అని జనం చర్చించుకుంటున్నారు.కవిత ప్రసంగంలో కేసీఆర్ మాత్రమే %-% పార్టీ అభ్యుదయంపై మౌనం!పార్టీ పేరు చెప్పకుండా కాంగ్రెస్‌ను ఓడించాలి అని కవిత ప్రకటించగా%ా% "బీఆర్ఎస్‌ను గెలిపించండి" అనే నినాదం మాత్రం ప్రస్తావించకపోవడం గమనార్హం. ఆమె స్పష్టంగా కేసీఆర్ ప్రస్తావనను మాత్రమే ప్రసంగంలో తీసుకొచ్చారు. ఇది పార్టీ అంతర్గత పరిణామాలకు, కుటుంబ రాజకీయాల పాశ్ర్వవేదికలకు సంకేతంగా చూసేలా ఉంది.జైలుపై నుంచి మళ్లీ బరిలోకి%ా% కానీ బలహీనంగా పార్టీ ఆదరణ!లిక్కర్ స్కాం, అరెస్ట్, జైలు అనంతరం మళ్లీ రాజకీయంగా యాక్టివ్ అయిన కవిత %-% బీసీ హక్కుల కోసం మహాలక్ష్మీ పోస్ట్‌కార్డు ఉద్యమం మొదలుపెట్టి ప్రజల్లోకి వస్తున్నారు. అయినా%ా% ఈ పర్యటనలో పార్టీవారే దూరంగా ఉండటాన్ని కార్యకర్తలు జీర్ణించుకోలేక పోతున్నారు. "కవితక్క పట్ల నాయకత్వం చూపిన అసహకారం గాయంగా మిగిలింది" అని జాగృతి శ్రేణులు మీడియాతో స్పందించారు.బీఆర్ఎస్ లోపల తలెత్తుతున్న అంతర్గత సంక్షోభం? ఇప్పటికే హరీశ్ రావు %-% కేటీఆర్ మధ్య విభేదాలు, వారిద్దరి మధ్య కోల్డ్ వార్, పవర్ సెంటర్ల పోటీ వంటి అంశాలపై పార్టీ అంతర్గతంగా చర్చలు జరుగుతున్న వేళ%ా% కవిత పునఃప్రవేశం కూడా వేరే మంజూరుగా కనిపిస్తోంది. అయితే, ఆమెకి పార్టీలో పూర్తిగా మద్దతు లేకపోవడం ఇప్పుడు ఓ పెద్ద సందేశం.రైతులు, మహిళలు అడిగిన అసలు ప్రశ్న"కేసీఆర్ గారాలపట్టికీ ఇప్పుడు పార్టీతో సంబంధం లేదంటారా?","ఒక్క పదవి లేకపోతే ఆమెతోకూడా కనెక్ట్ అవ్వరు ఏ నాయకుడు?" అంటూగ్రామీణ మహిళలు మీడియాకు ఆవేదన వ్యక్తం చేశారు.తుదివాక్యం: ఒక మహినేత కుటుంబం నుంచి వచ్చినా%ా% మద్దతు లేకపోతే సామాన్యుడే..!ఇది కేవలం కవిత వెంటే జరుగుతున్న ఘటన కాదు.ఇది బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం పడుతున్న సంఘర్షణలకు, లోపలికే పరిమితమైన విభజనలకు అద్దం."జాగృతి" మళ్లీ ఉద్యమించాలన్న ఆమె సంకల్పం, ఈ నిరాశ జనాలకు కొత్త చైతన్యం ఇస్తుందో లేదో...ఆమె నడక ఎలా సాగుతుందో రాబోయే రోజులు చెబుతాయి.

## పాలనలో నిస్సహాయతే రేవంత్ ప్రత్యేకత..!

పథకాల అమలులో తీవ్ర వైఫల్యం %-% సీఎం ఢిల్లీ పర్యటనలకే పరిమితం 'కేసీఆర్' జపమే తప్ప ప్రజలకు సేవచేసే ఆలోచన లేదు ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు కేశంపేట (రంగారెడ్డి జిల్లా), జూలై 12:ప్రజా గొంతుక:



తెలంగాణ సీఎం పదవిలో ఉన్నప్పటికీ ప్రజలకు మేలు చేసే పనికంటే ఢిల్లీ పర్యటనలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేశంపేట మండలం కాకునూర్ గ్రామంలో నిర్వహించిన గృహలక్ష్మి పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభిస్తూ ఆమె మాట్లాడారు.పల్లె ప్రజల వాస్తవ సమస్యలపై ప్రభుత్వానికి పట్టనట్లు ఉన్న తీరును ఈ సందర్భంగా ఆమె ప్రజలకు వివరిస్తూ, ప్రజలపై ప్రభావం చూపేలా మాట్లాడారు.చెప్పింది ఒకటి...చేసింది శూన్యంసీఎం ఎన్నికల హామీలను పూర్తిగా విస్మరించారని ఎద్దేవా చేసిన కవిత.."విద్యార్థినుల స్కూటీలు ఎక్కడ?కనీసం ఒకరు పొందారా?" అని ప్రశ్నించారు."కల్యాణలక్ష్మీకి లక్ష రూపాయలు, తులం బంగారం ఇస్తానన్నవారు...ఈ 18 నెలల్లో ఎవరికైనా ఇచ్చారా?" అని నిలదీశారు.ఇందిరమ్మ ఇళ్లు %-% కమిటీలు కాంగ్రెసుకే కట్టబెట్టారా? ఇందిరమ్మ ఇళ్ల పథకం పేరుతో కమిటీలు ఏర్పాటు చేసి, వాటిలో అన్నీ కాంగ్రెస్ కార్యకర్తలకే ఇచ్చారని ఆరోపించారు."ఇల్లు నామేం ఇచ్చాం అంటున్నారు... కానీ కమీటీలు మాత్రం మేమే ఎంపిక చేసుకున్నాం అంటున్నారు...ఇది ప్రజలను మోసం చేయడమే కదా!" అని మండిపడ్డారు.బియ్యమే కాదు %-% బస్సులు కూడా తగ్గించారా..?రేషన్ షాప్‌లలో పంపిణీ చేస్తున్న సన్న బియ్యంలో 50 శాతం దొడ్డుబియ్యే ఉందని ఆరోపించిన కవిత, దీనిని నిరూపించేందుకు సిద్ధమని చెప్పారు."గ్రామాల ప్రజలకు ఫ్రీ బస్సు పేరుతో ఏం చేశారంటే...ఉండిన బస్సులు కూడా తగ్గించేశారు" అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.మహబూబ్‌నగర్‌లో డీజిల్ కూడా లేదట..! సీఎం స్వగ్రామ జిల్లానే అయిన ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో అంబులెన్సులకు డీజిల్ పోసే పరిస్థితి లేదని పేర్కొంటూ,"ఇదే పాలనా వికలాంగత" అని విమర్శించారు.రాష్ట్రం మొత్తం అప్పుల్లో కూరుకుపోయిందని, ఇప్పటికే రెండు లక్షల కోట్ల అప్పు తీసుకున్నారని వెల్లడించారు.పద్ధతులేని ప్రభుత్వం %-% పోరాడే ప్రజలే దిక్కుఈ ప్రభుత్వం ప్రజల కోసం పని చేసే ప్రభుత్వమే కాదని,ప్రతి పనికీ వెంబడి తిరిగి చేయించుకోవాల్సిన పరిస్థితి నెలకొందని వ్యాఖ్యానించారు."ఈ ప్రభుత్వాన్ని నమ్మితే%ా% పథకాలు రావు, అభివృద్ధి ఉండదు" అని ఆమె చెప్పారు.ప్రజలకు హితవు %-% స్థానిక ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలని, ప్రజలు ఓటుతో గుణపాఠం చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా ప్రజలకు అసలు నిజం చెప్పాలన్నదే తన ఉద్దేశమని కవిత వివరించారు.

## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఆదేశానుసారం శ్రీమతి డి కె అరుణమ్మ గారి సూచన మేరకు..

-వడ్డేపల్లి మండలం రామపురంగ్రామంలో స్థానిక సంస్థల సన్నాహక కార్యక్రమం.-వడ్డేపల్లి మండల బిజెపి అధ్యక్షులు బోయ నాగరాజు ఆధ్వర్యంలో,



ఈ కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి అధ్యక్షులు తపాల రామాంజనేయులు ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటు హక్కు అడిగే బాధ్యత భారతీయ జనతా పార్టీకి మాత్రమే ఉందని తెలిపారు. ఎందుకనగా రాష్ట్రంలో బి ఆర్ఎస్ ప్రభుత్వం కానీ ప్రస్తుతం ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కానీ ఎటువంటి అభివృద్ధి కి నోచుకోవడం జరగలేదు కానీ భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ప్రతి సంవత్సరం వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వాలకు విడుదల చేస్తూ గ్రామాలకు నేరుగా నిధులను జమ చేయడం జరుగుతుంది గ్రామాల్లో సిసి రోడ్లు వైకుంఠధామాలుపల్లె ప్రకృతి వనాలు అంగన్వాడీలను ఆధునీకరణ నేరుగా గ్రామ పంచాయతీలకు నిధులు కేంద్ర ప్రభుత్వం ద్వారా మాత్రమే రావడం జరుగుతుంది. అలాగే ప్రభుత్వం బీసీలను మోసం చేస్తూ 42% ఇస్తామని అయోమయంలో గందరగోళానికి గురి చేస్తుందని ఇది పూర్తిగా జరిగినటువంటి అంశంగా దీనిని అనవుగా తీసుకొని స్థానిక సంస్థల పట్ల కాలయాపన చేస్తుందని పేర్కొన్నారు మిగతా రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అవినీతి లేకుండా పరిపాలిస్తుందని అవినీతి లేని ప్రభుత్వం ఒక బీజేపీ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. కావున రానున్నటువంటి స్థానిక ఎన్నికలలో గ్రామపంచాయతీ ఎన్నికలు గాని మున్సిపాలిటీ ఎన్నికలలో సర్పంచ్లను ఎంపీటీసీ జడ్పిటిసి లను బిజెపి అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అలాగే కార్యకర్తలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ కేంద్ర ప్రభుత్వ పథకాలను కేంద్రం విడుదల చేసేటువంటి నిధులను ప్రజలకు తెలపాలని కేంద్ర ప్రభుత్వం యొక్క లక్ష్యాలను ముందుకు తీసుకెళ్తూ ప్రజలను చైతన్యవంతం చేయాలని తెలిపారు అనేక కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి అనేక సంక్షేమ పథకాల గురించి వివరించారు.పీఎం కిసాన్ యోజన పథకం,విశ్వకర్మ యోజన యోజన పథకం, ప్రధానమంత్రి జీవిత పథకం,ముద్ర యోజన పథకం,లాంటి అనేక సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, అలంపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి రాజగోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు కేకే రెడ్డి ,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జయలక్ష్మి, రాజోలు మండల అధ్యక్షులు శశి కుమార్, సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, నరసింహులు భూత్ అధ్యక్షులు పరుష,తిరుమలేష్ రాఘవేంద్ర,రఘు,బి.కే శ్రీనివాసులు రంగస్వామి, మొదలగు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీలో కొత్త నాయకత్వానికి ఘన స్వాగతం

రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన రాంచందర్ రావు, మాధవ్‌కు శ్రీవర్ధన్ రెడ్డి అభినందనలు

హైదరాబాద్, జూలై 12 (ప్రజా గొంతుక):



రెండు తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్షులుగా నియమితులైన ఎన్. రాంచందర్ రావు (తెలంగాణ), పివియన్ మాధవ్ (ఆంధ్రప్రదేశ్)లను రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ సమావేశంలో శ్రీవర్ధన్ రెడ్డి వ్యక్తిగతంగా కలిసిన ఆయన ఇద్దరికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... కొత్త నాయకత్వం పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందన్నారు. "రాంచందర్ రావు, మాధవ్ ఇద్దరూ ఏబీవీపీ నుంచి బీజేపీ వరకూ ఉద్యమాల ద్వారా ఎదిగిన నాయకులు. వీరితో నా అనుబంధం ఏబీవీపీ కాలం నుంచే ఉంది. మాధవ్‌తో కలిసి ప్రకాశం జిల్లాలో విద్యార్థి ఉద్యమాలు నడిపిన దశలను గుర్తు చేసుకోవడం హర్షకరం," అని అన్నారు. బీజేపీ అనేది కేవలం పదవుల కోసం పోటీ చేసే పార్టీ కాదు. కష్టపడి పనిచేసే వారిని గుర్తించి గౌరవించే ప్రామాణికత కలిగిన పార్టీ అని స్పష్టం చేశారు. ఈ నియామకాలు పార్టీ కార్యకర్తల్లో నమ్మకం పెంచినాయని, గ్రామ స్థాయిలోనూ, పట్టణ స్థాయిలోనూ పార్టీ బలోపేతానికి ఇది బలమైన ప్రేరణ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష్యంగా అన్ని జిల్లాల్లో కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. "ప్రతిపక్షాల తప్పిదాలను ప్రజల్లోకి చాటాలని, బీజేపీ మాత్రమే ప్రజల కోసం నిలిచే వాస్తవ ప్రత్యామ్నాయ శక్తి అని చెప్పేలా పోరాట స్వరం పెంచాలి," అని ఆయన సూచించారు.

## గద్వాలడీఎస్పీ కార్యాలయం ని సందర్శించి అకస్మాత్తుగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస్ రావు ఐపీఎస్...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూలై 12 (ప్రజా గొంతుక ):



జోగులాంబ గద్వాల జిల్లాలో శాంతి భద్రతలు, ప్రజలకు అందుతున్న పోలీస్ సేవల నాణ్యతను పర్యవేక్షించేందుకు గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస్ రావు, ఐపీఎస్ గద్వాల్ జిల్లా డిఎస్పి కార్యాలయంలో అకస్మాత్తుగా తనిఖీ నిర్వహించారు.తనిఖీ సందర్భంగా, ఎస్సీ ఎస్టీ కేసులపై త్వరితగతిన యాక్షన్ తీస్కోవాలి అన్నారు గ్రేవ్ కేసులపై టైం బౌండ్లు తయారు చేసి త్వరితగతిన ప్లాన్ అఫ్ యాక్షన్ తీసుకోవాలి, కన్విక్షన్ రేట్ పెంచాలి అని ఆయన అన్నారు. వర్షాకాలం మొదలైనందువలన రైతులు పొలం పనుల్లో నిమగ్నమై ఉంటారు. ఈ సమయంలోనే నకిలీ విత్తనాల పంపిణీ పై దృష్టి సారించాలి, వరకట్న వేధింపు కేసుల్లో త్వరితగతిన యాక్షన్ తీసుకోవాలి ఆయన సూచించారు. సైబర్ నేరాలు,మత్తు పదార్థాల వినియోగంపై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించమని సూచించారు. డి ఎస్పీ గారికి కార్యాలయ నిర్వహణ, దర్యాప్తు ప్రగతి, రిజిస్టర్లు, హాజరు పుస్తకాలు, ఫిర్యాదుల నమోదు తదితర అంశాలను సవివరంగా పరిశీలించారు.అలాగే, ప్రజల ఫిర్యాదులపై తీసుకున్న చర్యలు, పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కార పరిస్థితులను సమీక్షిస్తూ, విచారణలో వేగం తీసుకురావాలని డి.ఎస్పీ గారికి ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ,ప్రజల పట్ల పోలీసుల ప్రవర్తన మర్యాదపూర్వకంగా ఉండాలి. కార్యాలయ వాతావరణం ప్రజలకు నమ్మకం కలిగించేలా ఉండాలి. ప్రతి పోలీస్ సిబ్బంది విధులను నిబద్ధతతో నిర్వర్తించాలి" అని సూచించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 13 జులై 2025

## అనుముల మండలం వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎన్నిక

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జులై: 12




నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎన్నిక అధ్యక్షులుగా పిల్లి నరేష్ యాదవ్ భారతీయ స్కూల్ హాలియా పి ఈ టి కార్యదర్శిగా ఆవుల చంద్రశేఖర్ యాదవ్ ఆకాంక్ష హై స్కూల్ పిఈటి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో అనుముల మండల పిడి వెంకట్రాం రెడ్డి సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు చెన్నుపాటి ధోమినిక్ ఎడవెల్లి రాంబాబు పి ఈ టి లు కాకునూరి రమేష్ పిల్లి రవి అనిల్ చంద్ర మంగ్య నాయక్ ప్రవీణ్ అనుముల కబడ్డీ కోచ్ కాకునూరి రాము తదితరులు పాల్గొన్నారు




## హెూలీయ దాసరి సంక్షేమ సంఘం నూతన మండలకమిటీప్రమాణ స్వీకారం

-గద్వాల జిల్లా అధ్యక్షుల ఉప్పు అంజి ఆధ్వర్యంలో,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూలై 12( ప్రజా గొంతుక ):

ఎన్నికల బీఫారం అందజేసి మండల కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు కమిటీ జాబితాతేదీ:- 11-07-2025 గద్వాల టౌన్ అధ్యక్షులు: కంచుకం ప్రవీణ్ కుమార్,టౌన్ అధ్యక్షులు: బొల్లు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి: చెన్నం శెట్టి వెంకటేష్,కోశాధికారి: చెన్నం శెట్టి ఆంజనేయులు, సలహాదారుడుబీ ఆకుల కొండన్న,ఉపాధ్యక్షులు, ఆకుల వెంకటేష్ ఉపాధ్యక్షులు: చెన్నం శెట్టి రాముడు, ఉపాధ్యక్షులు: కంచుకం వెంకటేష్, ప్రచార కార్యదర్శి: చెరుకుపల్లి మన్నెంకొండ, సంయుక్త కార్యదర్శి: చెన్నం శెట్టి వెంకటేష్, కార్యవర్గ సభ్యులు చెన్నం శెట్టి,మల్లేష్బోల్లు,గణేష్, కంచుకం కృష్ణ,చెన్నం శెట్టి రాజు, మద్ది మహేష్,చెరుకుపల్లి బీచుపల్లి, చెన్నం శెట్టి వెంకటేష్,చెన్నం శెట్టి రామకృష్ణ,చెన్నం శెట్టి కృష్ణ, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గద్వాల జిల్లా అధ్యక్షులుఉప్పు అంజి జిల్లా ప్రధాన కార్యదర్శి,పిన్నెం మనం కొండ జిల్లా కోశాధికారి,ఉప్పు వీరన్న లు తదితరులు ఉన్నారు.



## బాసరలో శ్రీ సరస్వతి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి కొండ సురేఖ

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



నిర్మల్ జిల్లా శ్రీ సరస్వతి దేవి ఆలయంలో శనివారం, తెలంగాణ రాష్ట్ర మంత్రులు కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ పాల్గొన్నారు దేవాదాయ శాఖ అధికారులు వేద పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి జ్ఞాపకం స్వామివారి ప్రసాదాలు అందజేసినారు రాష్ట్ర ప్రజల శాంతి, అభివృద్ధి కోసం దేవిని ప్రార్థించారు.అనంతరం, దేవస్థాన ప్రాంగణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. పరిసరాల అభివృద్ధి, భక్తులకోసం సౌకర్యాల విస్తరణ, క్యూలైన్లు, నీటి వసతులు, వీధి దీపాలు, టాయిలెట్లు వంటి పలు మౌలిక వసతుల పనులు చేపట్టనున్నారు.ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ బాసర దేవస్థాన అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తోంది. భక్తులు భక్తిశ్రద్ధలతో, సౌకర్యవంతంగా దర్శించుకునేలా చర్యలు తీసుకుంటాం అని పుణ్యక్షేత్రాల అభివృద్ధి రాష్ట్రంలో ధార్మిక పర్యాటకాన్ని కూడా బలోపేతం చేస్తుంది పేర్కొన్నారుఈ కార్యక్రమంలో అదిలాబాద్ ఎంపీ జి నగేష్ ముదల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ మాజీ కేంద్ర మినిస్టర్ వేణుగోపాల చారి దేవస్థాన అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం హర్షనీయం రాయికల్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జక్కుల సాగర్

ప్రజా గొంతుక న్యూస్ స్పెషల్ డెస్క్



ఇన్ని రోజులు బీసీలను రాకీయంగా వాడుకున్న నాయకులను చూశాం... మమ్మల్ని గోర్లు బర్లు కాస్కోడి. ఇదే మీ బతుకు అని గద్దెనెక్కిన రాజకీయ నాయకులను చూశాం... దేశంలో ఎక్కడా లేని విధంగా చరిత్రలో మొట్టమొదటిసారిగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి మీరు రాజ్యాధికారంలో భాగంకండి అనే నాయకుని ఇప్పుడు చూస్తున్నాం చదువుకొని డాక్టర్లు ఇంజనీర్లు ప్రభుత్వ ఉద్యోగులుగా ఒక మంచి ఉన్నత స్థాయిలో నిలవాలని కోరుకుంటూన్నాము నాయకులకు ఊడిగం చేయడం కాదు.మీరే నాయకులు అవ్వండి అని బిసిలకు భుజం తట్టే నాయకుడు రేవంతన్న కు ఒక్క బీసీ బిడ్డగా వారికీ ఎల్లవేళలా రుణ పడి ఉంటాం.. దేశ వ్యాప్తంగా బిసిలకు న్యాయం చేయాలని కొట్లాడుతున్న రాహుల్ గాంధీ అన్న గారికి.. బీసీ బిడ్డ టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ గారికి మంత్రి అడ్లూరిలక్ష్మణ్ కుమార్ గారికి మరియు మాజీ మంత్రి జీవన్ రెడ్డి గారికి ఎల్లవేళలా వారికీ రుణపడి ఉంటాం అని ...జెండాలు మోసే కార్యకర్తలు కాదు బిల్లుల మీద సంతకాలు పెట్టె నాయకులు అవ్వండి అని మాకు బలం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి హృదయపూర్వక ధన్యవాదములు బీసీల ఐక్యత వర్ధిల్లాలి

జై బీసీ

ఇట్లు జక్కుల సాగర్ రాయికల్ మండల కాంగ్రెస్ యూత్ వైస్ ప్రెసిడెంట్




## తెలంగాణ సాయుధ పోరాట యోధులు దొడ్డ నారాయణరావు మరణం వామపక్షఉద్యమాలకుతీరనిలోటు

పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు
ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్

కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు స్వాతంత్ర సమరయోధులు కామ్రేడ్ దొడ్డ నారాయణరావు మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకు పేద ప్రజలకు తీరని లోటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు.అనారోగ్య కారణాలతో శనివారం అమరులైన కామ్రేడ్ దొడ్డా నారాయణరావు భౌతిక కాయాన్ని గరిడేపల్లి మండల సిపిఐ పార్టీ నాయకులు సందర్శించి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా ఉద్యమాలలోతుపాకీ చేత పట్టుకొని పేద ప్రజల పక్షాన పోరాటం చేసి,అజ్ఞాత జీవితం గడటమే కాకుండా జైలు జీవితాన్ని కూడా గడిపిన చరిత్ర ఆయనదని అన్నారు.పేద ప్రజలకు ఈ ప్రాంతంలో వేలాది ఎకరాల భూములను పంచి పెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.ప్రత్యక్ష ఎన్నికలలో పాల్గొని చిలుకూరు గ్రామ సర్పంచ్ గా,ఎంపీపీగా, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గా,జిల్లా కోపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ గా అనేక పదవులను అలంకరించి పేద ప్రజలకు సేవ చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య మండల సిపిఐ కార్యవర్గ సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి,ఎడ్ల అంజి రెడ్డి, ప్రతాని సైదులు, తిరగమల్ల కిరణ్,కట్ట అశోక్ పగడాల శీను కుందూరు వెంకట్ రెడ్డి పోకల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయం నిధి 28,000 చెక్కునుఅందజేసినమాజీ ఎంపీపీ

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 12 (ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు గట్టు మండలం పరిధిలోని పెంచికలపాడు గ్రామానికి చెందిన లబ్ధిదారుడు పెద్ద నర్సింహులు తండ్రి అడివన్న కు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 28000 రూపాయలు చెక్కును గట్టు మండలం మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ గారి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పటేల్ నరేందర్ రెడ్డి,రిజ్వాన్ ధర్మనాయుడు, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## వరుణ దేవుని రాకకోసం చిన్నారుల తపన

గాగిల్లాపుర్ గ్రామంలో కప్పతల్లి ఆట మద్దూరు మండలం//ప్రజా గొంతుక ప్రతినిది//(ఏలూరు, బాలకృష్ణ) జులై12::



జూన్ మొదటి వారంలో పడాల్సిన వర్షాలు ఇప్పటి వరకు పడకపోవడంతో గ్రామ దేవతలకు పూజలు చేస్తూ. వర్షాలు కురవాలి వానదేవుడా, పంటలు బాగా పండాలి వానదేవుడా అంటూ పాటలు పాడుతూ చిన్నారులు కప్పతల్లి ఆటలు ఆడారు. ఈ పూజలు మద్దూరు మండలం గాగిళ్ళాపురం గ్రామంలో శనివారం రోజున నిర్వహించారు. చిన్నారులు అంతా కలిసి రోకలి బండను అలంకరించి మధ్యలో సంచిలో కప్పను తగిలించి డప్పు చప్పుల్లతో వర్షాలు పడాలని గ్రామం లో ఇంటింటికి తిరిగారు. ఇంటి వద్దకు వచ్చిన వారికి మహిళలు హారతి పట్టి కప్పతల్లిపై, చిన్నారులపై బిందెలతో నీళ్లు పోస్తూ వరుణుడు కరుణించాలని వేడుకున్నారు సాంప్రదాయ పద్ధతిగా వరుణ దేవుణ్ణి వేడుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా కొందరు గ్రామస్థులు మాట్లాడుతూ వర్షాకాలంలో వానలు కురువాలంటే పెద్దలు ఈ కప్పతల్లి ఆట ఆడేవారని వరుణుడు కనికరించి వర్షాలు కురిసేవని అన్నారు. అదే పద్ధతిని ఇప్పుడు పాటిస్తున్నామన్నారు.ఈ సంవత్సరం కూడా సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండాలని వరుణ దేవుణ్ణి కోరారు. కప్పతల్లి ఆడినవారిలో చైత్ర, అనిరుద్, అక్షయ్, రోహిత్, శ్రావణి, నీహారిక, అయాన్, అమూల్య, సంజన, తరుణ్, బిట్టు, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కృషి తో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





మధిర మండలం మల్లారం గ్రామంలో స్థానిక శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన ఇల్లు లేని నిరుపేదలకు గ్రామంలో 12 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరి అవగా అట్టి ఇండ్లకు శంకు స్థాపన కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సోరంశెట్టి కిషోర్ పాల్గొని ఆనాడు బట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రలో అనేకమంది ఇల్లు లేని సమస్యను బట్టి విక్రమార్క కి చేరవేగా ఆనాటి హామీల్లో భాగంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఐదు లక్షల రూపాయలు ఇస్తామని ఇచ్చిన మాట ప్రకారం నేడు అమలపరుస్తున్న సందర్భంగా చాలా సంతోషంగా ఉందని ఇది నిజంగా పేదలకు పండగ లాంటి వాతావరణం అని మధిర నియోజకవర్గ ప్రజలు భట్టి విక్రమార్క కి ధన్యవాదాలు తెలుపుకుంటున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏ ఈ అక్తార్ గ్రామ పంచాయితీ సెక్రటరీ మరియు మధిర మండల కాంగ్రెస్ నాయకులు నిడమనూరు వంశి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరివేద రాంబాబు మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు దుంప వెంకటేశ్వర రెడ్డి గ్రామ కాంగ్రెస్ నాయకులు కొంగర వెంకటేశ్వరరావు కొంగర రమేష్ పుల్లారావు వెంకట్రామయ్య షేక్ పీర్ సాహెబ్ మొగిలి రమేష్ మధిర సొసైటీ డైరెక్టర్ కొంగర రమేష్ఇందిరమ్మ కమిటీ వెంగళ పరుశురాం దారెల్లి ప్రసాద్ గొల్లమందల మాణిక్యం మొగిలి తిరుపమ్మ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మరియు గ్రామ కాంగ్రెస్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షుల ను కలిసినతిరుపతిరవీందర్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ డిక్లరేషన్ ప్రకారం 42% రిజర్వేషన్ బిల్లు రాష్ట్ర కేబినెట్ ఆమోదించిన సందర్భంగా ఈ బిల్లు అమలు పొందడం కోసం కృషి చేసిన టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన టిపిసిసి ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు తిరుపతి రవీందర్ వారితో పాటు నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోర్పునురి శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# చెట్ల నరికి బెదిరింపులు కాలనీవాసుల ఆందోళన





మెహిది గార్డెన్ కాలనీలో విద్యుత్ శాఖ అరాచకాలు ఫారెస్ట్ అధికారులు విచారణ చేసినా ఫలితం లేరు  చర్యలు తీసుకోవాలని డిమాండ్
ఇకపై చెట్లను నరకరాదని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కాలనీవాసుల విజ్ఞప్తి శంషాబాద్, జూలై 10 (ప్రజా గొంతుక):

శంషాబాద్ మున్సిపాలిటీ 18వ వార్డులోని మెహిది గార్డెన్ కాలనీలో విద్యుత్ శాఖ సిబ్బంది ప్రభుత్వ హరితహారం పథకంలో భాగంగా నాటి చెట్లను అనుమతి లేకుండా అడ్డంగా నరికి రోడ్డుపై పడేయడం పట్ల కాలనీవాసులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. చెట్లను రక్షిస్తూ వస్తున్నామని చెబుతున్న వాసులు, ఈ చర్యను పర్యావరణాన్ని క్షీణతకు గురిచేసే చర్యగా అభివర్ణించారు.బహిరంగంగా ప్రజలను బెదిరిస్తున్న విద్యుత్ అధికారుల జూలై 9న జరిగిన ఈ ఘటనపై ప్రశ్నించిన వాసులను విద్యుత్ శాఖ సిబ్బంది బహిరంగంగా బెదిరించినట్లు కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు."మీ ఇంటికి, మీ కాలనీకి ఇకపై ఏ విద్యుత్ పని అవసరమైనా మేము చేయము" అంటూ ఓపెన్‌గా బెదిరించారని, ఇది ప్రభుత్వ ఉద్యోగుల వైఖరికి మచ్చుతలపుని స్పష్టంగా చూపిస్తోందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు.ఫారెస్ట్ శాఖ విచారణ చేసింది... కానీ చర్యలు కనిపించలేదుఈ ఘటనపై కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున ఫారెస్ట్ శాఖకు ఫిర్యాదు చేయడం జరిగింది. వారు స్పందించి కాలనీలోకి వచ్చి పంచనామా, విచారణ చేపట్టి వెళ్లారు. కానీ ఇప్పటివరకు ఏ చర్యలు తీసుకోలేదని వాసులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. "వారు వస్తే చాలు కాదు, ఫలితాలు కనిపించాలి" అని వాసులు వ్యాఖ్యానించారు.ఇది కక్షపూరితంగా జరిగిన చర్య %-% ఖాజా అలీఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు మొహమ్మద్ ఖాజా అలీ మాట్లాడుతూ.."విద్యుత్ శాఖ సిబ్బంది కక్షపూరితంగా ప్రవర్తిస్తున్నారు. ప్రజలను బెదిరించడం అతి దుర్మార్గం. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల పట్ల ఇలా ప్రవర్తిస్తే ఏ న్యాయం బతుకుతుంది? తగిన చర్యలు తీసుకోవాలి, బెదిరింపులకు పాల్పడిన వారిని విధుల నుండి తొలగించాలి." అని ఆగ్రహం వ్యక్తం చేశారు.వాస్తవంగా ఇది ప్రజాస్వామ్యంపై దాడివిద్యుత్ శాఖ ఉద్యోగుల బెదిరింపులు, చెట్ల నరికి చర్యలు %-% ఇవన్నీ ప్రజల హక్కులను లౌలమ్యం చేయడమేనని వాసులు పేర్కొన్నారు. "ఇలాంటి చర్యలు దినదిన గండంగా మారుతున్నాయి. విద్యుత్ శాఖ స్పందించకపోతే ఈ వ్యవహారం మరింత దిగజారుతుంది" అని హెచ్చరించారు.ఇకపై చెట్లను నరకరాదని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలికేవలం ఈ ఒక్క కాలనీకి సంబంధించిన సమస్య కాదు... "ఇలాంటి చర్యలు ఇక ఎక్కడా జరగకూడదని, విద్యుత్ శాఖకు, ఇతర శాఖలకు చెట్లను రక్షించాలన్న స్పష్టమైన మార్గదర్శకాలు అవసరం" అని వాసులు కోరుతున్నారు. ప్రభుత్వ హరితహారం లక్ష్యాలను వేరే శాఖలు ధ్వంసం చేయకుండా పర్యవేక్షణ ఉండాలని అభిప్రాయపడ్డారు.కాలనీవాసుల న్యాయ డిమాండ్లు: విద్యుత్ శాఖ సిబ్బందిపై చట్టపరమైన చర్యలు బెదిరింపులకు పాల్పడిన అధికారులపై విధుల నుండి తొలగించలి.? ఫారెస్ట్ శాఖ విచారణ ఆధారంగా తక్షణ చర్యలు ఇతర శాఖలకు చెట్ల రక్షణపై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలి. ఇటువంటి చర్యలు మరెక్కడా జరగకుండా కట్టడిఫిర్యాదు చేసినవారుఅధ్యక్షుడు: మొహమ్మద్ ఖాజా అలీప్రధాన కార్యదర్శి: మొహమ్మద్ ఘౌస్ అలీకోశాధికారి: చెమటలు ఇర్ఫాన్ అహ్మద్ఆర్గనైజింగ్ సెక్రటరీ: ఎం.ఏ. లతీఫ్,సభ్యులు: ఎం.ఏ. మోయిజ్, ఎం.హెచ్. హుస్సేన్, తరులు పాల్గొన్నారు

## కోటపల్లివిద్యార్థినిలపై అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని

## ఆశ్రమపాఠశాల ప్రధానోపాధ్యాయుడు తరలింపు

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్  ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల జిల్లా జులై 12, కోటపల్లి మండల కేంద్రంలో గల ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థినులపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ. అశోక్ అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపణ మేరకు చర్యలలో భాగంగా ఆసిఫాబాద్ బాలుర వసతి గృహానికి తరలించినట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలికలపై అసభ్యంగా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయుడిని పాఠశాల నుండి తొలగించాలని ఆ పాఠశాల 9, 10 తరగతుల విద్యార్థులు నిరసన తెలుపగా దర్యాప్తుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. దర్యాప్తు అధికారులు ఉపాధ్యాయులు, వాచ్‌మెన్, విద్యార్థులతో విచారణ జరుపగా, ప్రధానోపాధ్యాయుడు తమతో ప్రవర్తించే విధానంపై వివరణ ఇచ్చారని, ఉపాధ్యాయులు తమ వివరణలో ప్రధానోపాధ్యాయుడు విద్య విషయంలో కఠినంగా ఉంటారని, విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉంటారని, మహిళా సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించినట్లు ఆరోపణలు లేవని తెలుపగా, వాచ్‌మెన్ దుష్ప్రవర్తన గురించి తనకు తెలియదని వివరించినట్లు తెలిపారు. ఒక మహిళా ఉద్యోగి విద్యార్థుల మాదిరిగానే దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. బాలికల వివరణను పరిగణనలోకి తీసుకుని సదరు ప్రధానోపాధ్యాయుడిని వెంటనే మంచిర్యాల జిల్లా నుండి ఆసిఫాబాద్ జిల్లాలోని బాలుర వసతి గృహానికి తరలించడం జరిగిందని, కోటపల్లి పాఠశాలలో పూర్తి అదనపు ప్రధానోపాధ్యాయుడిగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని నియమించడం జరిగిందని తెలిపారు. విద్యార్థుల కోరిక మేరకు, విద్యార్థుల భద్రత కోసం మహిళా ఉపాధ్యాయురాలిని సంక్షేమ అధికారిగా నియమించడం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై నిష్పాక్షికమైన, వివరణాత్మక దర్యాప్తు నిర్వహించడానికి ఒక మహిళా జిల్లా అధికారి, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి- ఆసిఫాబాద్‌ను విచారణ అధికారిగా నియమించడం జరుగుతుందని తెలిపారు.ఈ విషయమై ప్రధానోపాధ్యాయుడు తన వివరణలో స్థానిక నాయకులు తనను డబ్బు కోసం బ్లాక్ మెయిల్ చేశారని, ఇవ్వకపోవడంతో సస్పెన్షన్ చేస్తామని బెదిరించి ఆందోళనను ప్రేరేపించారని తెలిపారు.

## రేవంత్ సర్కార్ తోనే సామాజిక న్యాయం

"బీసీలకు 42 శాతం విప్లవాత్మక  నిర్ణయం"మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పుల్లూరి,రాజు:
మద్దూరు మండలం//ప్రజాగొంతుక ప్రతినిధి//(ఏలూరు, బాలకృష్ణ) జులై12::



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఆర్డినెన్స్ ద్వారా చట్ట సవరణ చేయాలన్న రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం విప్లవాత్మక అభినందనీయమని, కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుందని  బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలుకు రాష్ట్ర మంత్రి వర్గం తీర్మానం చేయడాన్ని పురస్కరించుకుని బీసీ నాయకులు సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా శనివారం రోజు కాంగ్రెస్ శ్రేణులు మిఠాయిలు పంచిపెట్టారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పుల్లూరి రాజు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం, రిజర్వేషన్ అమలు విషయంలో ఎలాంటి ఆటంకాలు సృష్టించిన బలహీనవర్గాల ద్రోహిగా మిగిలిపోతారన్నారు. రాష్ట్రంలో అమలులో ఉన్న పంచాయతీరాజ్ చట్టం-2018ను సవరించి, ఆర్డినెన్స్‌ను తేవడం ద్వారా ఈ రిజర్వేషన్లను వర్తింపజేయడానికి మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని అన్నివర్గాల వారు హర్షం వ్యక్తం చేశారన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన

## చర్యలు తప్పవు . జైపూర్ ఏసిపి ఏ వెంకటేశ్వర్లు

. ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



మంచిర్యాల జిల్లా శనివారం జైపూర్ ఏసిపి ఏ వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో ఇందారంలో కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించినారు ప్రజలతో ముఖాముఖి మాట్లాడుతూ కొత్త వ్యక్తులు ఎవరు వచ్చినా వారి వివరాలు తెలుపాలని ఈ ప్రాంతంలో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఏదైనా సమస్య విషయంలో డయాల్ 100 కాల్ కాని, స్థానిక పోలీసు కి  సమాచారం ఇవ్వాలని వారు ఎలా ప్రతిస్పందిస్తున్నారని, భద్రత పరమైన విషయాలపై,  పోలీసుల పనితీరుపై అక్కడి వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలోని రౌడీషీటర్స్, సస్పెక్ట్ షీట్స్ లకు కౌన్సిలింగ్ నిర్వహించి వారి ప్రస్తుత పరిస్థితి, జీవన విధానం ను అడిగి తెలుసుకుని ప్రజా జీవనానికి భంగం కలిగించిన, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా పై నిఘా, నియంత్రణలో భాగంగా  ఇందారం లోని అనుమానస్పద ప్రాంతాలను  ఇండ్లను,ఇంటి పరిసరాలను నార్కోటిక్ డాగ్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది.  టూ వీలర్ వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని వాహన తనిఖీలు నిర్వహించినారు 70 టూ వీలర్స్ ఐదు ఆటోలు ఇతర వాహనాల పేపర్లు చెక్ చేసి సరైన పత్రాలు లేనివారికి జరిమానాలు విధించినారు చట్ట ప్రకారం ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా జీవించే ప్రజలకు పోలీస్ ఎప్పుడు అందుబాటులో ఉంటుంది. వారికీ సహాయ సహకారం అందిస్తాం వారికీ అండగా ఉంటాం  అదేవిదంగా చట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలి పెట్టేది, ఉపేక్షించేది లేదు అని అసాంఘిక కార్యకలపాలకు పాల్పడే వారిని  జైలుకు పంపిస్తామని ఏసిపి  హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసిపి ఏ వెంకటెశ్వర్లు శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణు చందర్  జైపూర్ ఎస్ఐ శ్రీధర్, శ్రీరాంపూర్ ఎస్సై సంతోష్ లు, టి ఎస్ ఎస్ పి పోలీస్ సర్కిల్ పోలీస్  సిబ్బంది పాల్గొన్నారు.

## మొగిలిగిద్దకు 50 లక్షల మైనారిటీ కమ్యూనిటీ హాల్ మంజూరు

ప్రొసీడింగ్ అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యేను సన్మానించిన మైనారిటీ నాయకులు, గ్రామస్థులు




మొగిలిగిద్ద, జూలై 12 (మన సాక్షి గొంతుక): మొగిలిగిద్ద గ్రామంలో మైనారిటీలకు కమ్యూనిటీ హాల్ (షాది ఖానా) నిర్మాణానికి ప్రభుత్వం 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసింది. ఫరూఖ్‌నగర్ మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మొగిలిగిద్దలో నిర్వహించిన బహిరంగ సభలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో గ్రామంలో మైనారిటీ జనాభా అధికంగా ఉండటంతో కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలంటూ విజ్ఞప్తి చేశాడు. దీనికి వెంటనే సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి, అక్కడే హాల్ మంజూరు చేస్తానని ప్రకటించాడు. త్వరలోనే నిధులు విడుదల కాగా, శుక్రవారం అధికారికంగా ప్రొసీడింగ్‌ను గ్రామంలోని మైనారిటీ నాయకులకు ఎమ్మెల్యే అందజేశాడు. ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు, గ్రామస్థులు ఎమ్మెల్యేను పూలమాలలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అంబటి రాజు, మైనారిటీ నాయకులు మాలిభాయ్, రావుఫ్ బాయ్, పాషా బాయ్, హాజి బాయ్, లతీఫ్ బాయ్, ఖలీల్, బబ్లు, షాబీర్, ఫాజిల్, అమిర్, సమీర్, తబ్రేజ్, అంబటి రంజిత్, భరత్, కుమార్, లడ్డు తదితరులు పాల్గొన్నారు. కమ్యూనిటీ హాల్ మంజూరుతో మైనారిటీలు ఇక తమ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు సజావుగా నిర్వహించుకునే వీలు కలుగుతుందని వారు హర్షం వ్యక్తం చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 13 జులై 2025

# కంటి చూపును ఉచితంగా తీసుకువస్తున్న ఐక్యత శిబిరం






పేదల కళ్లకు వెలుగు % వేల మందికి ఉచిత వైద్య సేవలు సంకల్పబద్ధంగా ముందుకు సాగుతున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవా యాత్ర
కల్వకుర్తి, జూలై 12 (మన సాక్షి):

కంటి సమస్యలతో బాధపడుతున్న పేదలకు కొత్త చూపును అందిస్తూ శంకర నేత్రాలయ సహకారంతో ఐక్యత ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలు విస్తృత ఆదరణ పొందుతున్నాయి. శనివారం నాడు కల్వకుర్తిలోని సీకేఆర్ ఫంక్షన్ హాలులో జరుగుతున్న శిబిరాన్ని ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణా రెడ్డి సందర్శించారు.?? “చూపును కోల్పోతున్న పేదలకు ఆశాజ్యోతి ఈ శిబిరం” %-% కృష్ణా రెడ్డిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-ద్యాన్ని అందుకోలేని పేదల కళ్లకు చూపునివ్వడం అన్నదే నిజమైన మానవతా ధర్మం. గత సంవత్సరం నుంచే సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టి, నియోజకవర్గవ్యాప్తంగా పెద్ద ఎత్తున పేద ప్రజలకు ఉపయోగపడేలా శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు మూడు మండలాల్లో నిర్వహించిన ఈ శిబిరాలను 20,000 మందికిపైగా సందర్శించగా, 15,000 మందికి కంటి పరీక్షలు, 8,000 మందికి కంటి అద్దాలు పంపిణీ, 450 మందికి శుక్లాల శస్త్రచికిత్సలు నిర్వహించడం అభినందనీయమైన పని? అన్నారు.?? “పేద ప్రజల కళ్ళలో వెలుగు చూపాలన్నదే మా లక్ష్యం” %-% రాఘవేందర్ రెడ్డిఈ సందర్భంగా మాట్లాడిన ఫౌండేషన్ ఛైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ %-%?నిరుపేదలు ఎదుర్కొంటున్న కంటి సమస్యలపై గత ఏడాది నుంచే మనం ప్రత్యేక దృష్టి సారించాం. వెల్దండ, ఆమనగల్, కల్వకుర్తి పట్టణాల్లో శిబిరాలు ఏర్పాటు చేసి, అవసరమైన వారికి కంటి పరీక్షలు, అద్దాలు, శస్త్రచికిత్సలు అందిస్తున్నాం. ఈ సేవా కార్యక్రమం పేదల ఆశగా నిలుస్తోంది? అని పేర్కొన్నారు.????? వైద్యులు మాట్లాడారు:డాక్టర్ విజయలక్ష్మి %-% శంకర నేత్రాలయ?ఇక్కడ పేషెంట్లలో చాలా మంది చూస్తే దిగులుగా ఉంది. కనీసం పరీక్షించుకునే పరిస్థితిలో లేని వారు ఉన్నారు. ఇలాంటి శిబిరాలు వల్ల వారికి చికిత్స, కొత్త చూపు లభిస్తున్నాయి. ఇది మహత్తరమైన కార్యక్రమం? అన్నారు.రోగుల హృదయవేదన... కొత్త ఆశపెద్దమ్మ బచ్చమ్మ %-% 65 ఏళ్లు, వెల్దండ మండలం:లి?నిజంగా నాకు రెండేళ్లుగా స్పష్టంగా కనిపించడం లేదు. డబ్బుల్లేక ఆసుపత్రికి వెళ్లలేకపోయా. ఈ శిబిరంలో పరీక్షించి, ఆపరేషన్ చేసి, కళ్లద్దాలు కూడా ఇచ్చారు. ఇప్పుడు నాకు తెలిసిన వాళ్లందరినీ గుర్తుపట్టగలుగుతున్నా. దేవుడి తరువాత మా కోసం పనిచేసినవాళ్లు వీరే? అని కన్నీటి కలకలలతో చెప్పింది.?? ఉచిత శిబిర వివరాలు:%ఎ%ఐదు రోజులుగా కొనసాగుతున్న ఈ శిబిరంలో ఇప్పటివరకు 140 మంది శుక్లాల రోగులకు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తయ్యాయి.రేపటితో ఈ ఉచిత కంటి శిబిరం ముగియనుంది.?? పాల్గొన్నవారు:శ్రీరాములు, నరేందర్ గౌడ్, యూసుఫ్ బాబా, గణేష్, రఘు, యాదయ్య, శ్రీపతి, శేఖర్ రాఘవేందర్, శ్రీను, నాగిళ్ల శివ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళిని...

– హైదరాబాద్ నాంపల్లి కోర్టు గ్రేట్ ఎంప్లాయిస్ యూనియన్ కలవడం జరిగింది.




సంపూర్ణమైన విశ్లేషణతో కూడిన సలహాలు సూచనలు ఇస్తూ, రాబోయే నూతన విద్యా విధానంలోని ఏర్పడే సవాలను వాటి అమలు గురించి వివరించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి ని శాసనమండలి సభ్యులు అద్దంకి దయాకర్ వివరిస్తూ తెలంగాణ టీచర్స్ యూనియన్ ఉపాధ్యాయ సంగమే కాదు ఇది ఉద్యమ సంఘం అని కూడా వ్యాఖ్యానించడం జరిగింది. నాయకులు కే. బుచ్చన్న, మేడికొండ ఈశ్వర్, పాలవాయి లక్ష్మీనారాయణ కొండాపురం ప్రతాప్ మరియు గుందిమల్ల రామకృష్ణలు ఉన్నారు.



## జూరాలప్రాజెక్టుపై నాటి అసెంబ్లీటైగర్.సమరసింహారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.

జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం రేవులపల్లిజూరాలప్రాజెక్టుని సందర్శించిన నాటి అసెంబ్లీ టైగర్,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్,మాజీముఖ్యమంత్రి,మాజీ మంత్రి వర్యులుడీ.కే.సమరసింహారెడ్డిప్రాజెక్టు అభివృద్ధి కి సంబంధించి అక్కడి అధికారులతోకొన్నివిషయాలుతెలుసుకున్నారు

## సిఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు భరోసా లాంటిది

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్
ప్రజా గొంతుక//హత్నూర జులై 12//



నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో శనివారం నాడు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హత్నూర మండలానికి చెందిన లబ్ధి దారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజీ రెడ్డి,మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి. ఈ సంధర్భంగా ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు భరోసా లాంటిదని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హత్నూర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణ,హకీమ్,విఠల్ రెడ్డి,ప్రభు రెడ్డి,సందీప్, కోటంల వెంకటేష్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు

## రైతులు కి సకాలంలో ఎరువులు ఇవ్వాలి.సాంబశివరావు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఎం మణుగూరు మండల కార్యదర్శి సత్ర పల్లి సాంబశివరావు మాట్లాడుతూ. మండలంలో రైతులు సుమారు 8,000 మంది ఉన్నారని వారికి ఎరువులు అందుబాటులో ఉంచాలని వ్యవసాయ శాఖ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పత్తి మొక్కజొన్న సాగు రైతులకు యూరియా లేక ఆందోళన చెందుతున్నారని వ్యవసాయ సాగు సీజన్ ప్రారంభ దశలో ఎరువుల కొరతతో రైతుల ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.నకిలీ మందులు తక్కువ ధరలకు తెచ్చి ఎక్కువ రేట్లకు అమ్ముకుంటున్న ఎరువుల షాపులపై నిత్యం వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని పక్షంలో రైతుల అమాయకత్వ నీ ఆసరా చేసుకుని లక్షల్లో డబ్బులు పోగు చేసుకుంటున్నారని.సాగు చేసుకుంటున్నా రైతులకు మాత్రం అప్పులు మిగులుతున్నాయని రైతుల పక్షాన వ్యవసాయ శాఖ అధికారులు నిత్యం పరిరక్షణలో ఉండాలన్నారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులను ఏకం చేసి పోరాటాలు చేస్తామన్నారు.




## చౌదర్ గూడెం నూతన ఎస్సై వెంకటేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

చౌదర్ గూడెం కాంగ్రెస్ పార్టీ యూత్ వైస్ ప్రెసిడెంట్ దానెల్
ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి విజయ్ కుమార్

షాద్ నగర్ నియోజకవర్గ, చౌదర్ గూడెం మండలంలో, నూతన ఎస్సై వెంకటేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన చౌదర్ గూడెం మండల కాంగ్రెస్ పార్టీ యూత్ వైస్ ప్రెసిడెంట్ దానెల్ అనంతరం శాలువతో సత్కరించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం చౌదర్ గూడెం మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎల్లావేళల ప్రజలకు సేవలు అందించాలని కోరారు

## ఆందోల్ మైసమ్మ దేవాలయంలో మొదటి రోజుఅఖండ దీపారాధన

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం మల్కాపురం గ్రామ పరిధిలో ఉన్న శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం మల్కాపురం గ్రామం నందు బోనాల ఉత్సవం సందర్భంగా మొదటి రోజు అఖండ దీపారాధన పుట్ట మన్ను తెచ్చు కార్యక్రమం కార్యనిర్వహణాధికారి ఎస్ మోహన్ బాబు మరియు చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి చేతుల మీదుగా నిర్వహించడం జరిగినది.ఇట్టి కార్యక్రమం నందు ధర్మకర్తలు బుర్ర స్వామి,అత్తాపురం అంజిరెడ్డి చిట్టంపల్లి జంగయ్య ,కంచర్ల ప్రవీణ్ రెడ్డి, సోమ రాఘవేందర్ రెడ్డి, ఎలవర్తి రవీందర్, గుండ్ల అశోక్ ,ఎల్లంకి రమేష్ చారి, శ్రీమతి సంగం యాదమ్మ మల్లేష్ ,ఫకీరు గణేష్ రెడ్డి ,చేపూరి మహేష్ ,ఈడుదుల లింగస్వామి ,పబ్బు కిరణ్ గౌడ్ ,శివప్రసాద్ శర్మ అర్చకులు మరియు సిబ్బంది ఏ సత్తిరెడ్డి గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# సిపిఎం నాయకులు ప్రెస్ మీట్ లో మాట్లాడిన విధానంటిఆర్ఎస్ కి బీటీంమాట్లాడినట్లుగా వుంది

సూరంశెట్టి కిషోర్......ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గార్ల నాయకత్వంలో పేద అర్హులైన వారికి ఇంద్రమ్మ ఇళ్ల పంపిణీ జరుగుతుంది గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ అధికారంలో ఉండగా ఏ గ్రామంలో కూడా ఒక ఇల్లు ఇవ్వకపోతే అవి పడాకునపడి గ్రామానికి 100 నుండి 200 ఇల్లు అర్హులు వున్నారు రాష్ట్రంలో నియోజకవర్గానికి సంవత్సరానికి 3500 ఇల్లను మంజూరు చేస్తూ ప్రతి సంవత్సరం 3500 ఇళ్లను ఇస్తామని ప్రణాళికలు సిద్ధం చేసి ఇప్పటికే ఒక విడత ఇవ్వడం జరిగింది. రెండో విడతను త్వరలోనే ప్రారంభిస్తారు అది ప్రజలకు చెప్పకపోగా దిగజారి సిపిఎం నాయకులు మాట్లాడుతున్నారు.నియోజకవర్గంలో వితంతువులకు వికలాంగులకు ఇవ్వలేదో చర్చిద్దాం రండి కేవలం ప్రచారం కోసం ప్రెస్ మీట్ లో ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం కాదు ఇళ్ల స్థలాలు లేనివారికి ఇల్లు ఇవ్వటం ఈ లిస్టులో కుదరదు కానీ అటువంటి వారికి ఫ్లెక్సీ తయారు చేయించి ప్రభుత్వ కార్యాలయాలు ఎదుట దిగజారి ధర్నాలకు చేస్తూ రాజకీయ వ్యభిచారం చేస్తున్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ వారికే ఇచ్చారంటున్నారు ప్రతి గ్రామం వెళ్దాం టిఆర్ఎస్ టిడిపి సీపీఎం సీపీఐ పార్టీల వారికి కూడా భట్టి విక్రమార్క ఆదేశాలతో ఇందిరమ్మ ఇళ్ళను ఇవ్వడం జరిగింది. అభివృద్ధిని చూసి ఓర్వలేక భవిష్యత్తులో రాజకీయ సన్యాసం అనే వైరాగ్యంతో ఈరోజు మాట్లాడుతున్నారు ప్రజలకు మాయమాటలు చెప్పి ఎండిఓ ఎంఆర్ఓ ఆఫీసుల ముందు ధర్నాలకు తీసుకువస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుకుంటూ వారి దగ్గర సభ్యత్వాల పేరుతో వసూళ్లకు పాల్పడుతున్నారు. రోజుకు ఒక కార్యక్రమం పేరుతో ఫోటోలు దిగుతూ దిగజారుడు రాజకీయం చేస్తున్నారు. సిపిఎం పార్టీ అంటేనే 10 సంవత్సరాలుగా టిఆర్ఎస్తో అనుబంధంగా ఉన్న పార్టీ 10 సంవత్సరాలలో ప్రశ్నించడం మానేసి వారిని సమర్థిస్తూ వచ్చారు నిరాధారమైనటువంటి ఆరోపణలు అర్ధరహితమైనటువంటి వాదనలతో నిరుపేదలను రెక్కాడితే డొక్కాడని రోజువారి కూలీలను వారి పనులను మాన్పించి ధర్నాలకు రోజు ఆఫీసర్ల వద్దకు కలెక్టర్ల వద్దకు వెళ్దాం రండి అంటూ గ్రామాలలో రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నారు వీటిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తూ ఇటువంటి దిగజారుడు నీచ రాజకీయాలకు మాని మదిర నియోజకవర్గ అభివృద్ధిని ఆహ్వానించండి మదిర నియోజకవర్గంలో ఇటువంటి దిగజాడు రాజకీయాలకు తావివ్వమని హెచ్చరిస్తున్నాం అని సూరంశెట్టి కిషోర్ దుయ్యబట్టారుఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి ఏఎంసీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు మండల కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు షేక్ జహంగీర్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు జింకల కోటేశ్వరరావు డివిజన్ అధ్యక్షులు యండి రహీం మైలవరపు కోటేశ్వరరావు శాసనాల శ్రీనివాసరావు దూదేకుల జానీ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




# అధికార పక్షం ఎవరైనా ప్రజా సమస్యలపై పోరాటమే సిపిఎం ఎజెండా!

మందా సైదులు సిపిఎం పార్టీ మధిర మండల కార్యదర్శి.....
ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

సిపిఎం పార్టీ నాయకులు లేవనెత్తిన ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం ఉంటే, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులంతా అర్హులే అయితే గ్రామ సభలు పెట్టి ఎందుకు ఎంపిక చేయలేదు దీనికి సమాధానం చెప్పండి గౌరవ కాంగ్రెస్ పెద్దలారా?దెందుకూరు గ్రామం రండి లేదా తాసిల్దార్ సమక్షంలో వెలిజాల శిరోమణి అనే మహిళకు ఇళ్ల స్థలం లేదు అనే నిర్ధారణ జరిగితే మేం క్షమాపణ చెప్పడానికి సిద్ధం.ఆమె కి ఇంటి స్థలం ఉంటే ఇల్లు ఇవ్వడానికి మీరు సిద్ధమా? కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకయ్య బాబు పై నింద వెయ్యాల్సిన అవసరం సిపిఎం పార్టీకి లేదు.ఖమ్మంపాడు గ్రామ బాధితురాలు తాము డబ్బులు చెల్లించినది నిజమా అబద్ధమా అని దానికి సంబంధించిన సాక్షాలు పరిశీలించి మీడియా మిత్రుల సమక్షంలో ఏది వాస్తవం తేలుద్దాం దానికి సిపిఎం పార్టీ సిద్దం మీరు సిద్ధమా? అవినీతి జరిగిందని తెలిస్తే ఇందిరమ్మ కమిటీలను రద్దు చేస్తారా? టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ ఎన్ని ఆందోళన కార్యక్రమాలు చేసింది కాంగ్రెస్ పార్టీ ఎన్ని ఆందోళన కార్యక్రమాలు చేసిందో లెక్కతీద్దాం ఎవరు తక్కువ ఆందోళన కార్యక్రమాలు చేస్తే వాళ్లే టిఆర్ఎస్ కి బీటింగా ఒప్పుకుందాం దీనికి మీరు సిద్ధమా? ఇప్పటికైనా ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహించే సిపిఎం పై నిందలు వేయడం ఆపి గ్రామాలలో అర్హులైన పేదలకు ఇల్లు ఇచ్చే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాం.

# ప్రణీత్ఆంటీలియాగేటెడ్కమ్యూనిటీలో మాజీ ఎమ్మెల్యే పర్యటన

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి,ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీ వాసుల విన్నపం మేరకు లిమాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శనివారం ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీ లో పర్యటించారు.గేటెడ్ కమ్యూనిటీ ప్రజల రహదారి సమస్యను తెలుసుకొని ఆ ప్రాంతం ప్రజలకు జరుగుతున్న అన్యాయం పట్ల సంబంధిత అధికారులతో మాట్లాడారు.అనంతరం ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీ నుండి 100 అడుగుల రహదారి ప్రవేశపెట్టే ప్రయత్నాలు నిలిపేయాలని సంబంధిత అధికారులను కోరారు.ఎన్నో సంవత్సరాల నుండి నివసిస్తున్న ప్రజలను భయభ్రాంతులకు గురిచేయవద్దు అని అన్నారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మీడియాతో మాట్లాడుతూ...ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీ గుండా ఏర్పాటు చేసే రహదారి ప్రయత్నలను తీవ్రంగా ఖండించారు.రియల్ ఎస్టేట్ భడా వ్యాపారులు వారి స్వలాభ ప్రయోజనాల కోసం ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పు త్రోవ పట్టించే ప్రయత్నం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు.ప్రణీత్ ఆంటీలియా కాంపౌండ్ వెనుక భాగంలోని భూమి సర్వే నం.170, ఉప సర్వే నంబర్లు, నిషేధిత జాబితాలో ఉన్నాయని అదేవిధంగా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ,ఇంచార్జ్ శ్రీధర్ బాబు ల దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు.ఈ భూమిని సర్వే జరిపించి మల్లంపేట నివాసితుల కోసం కమ్యూనిటీ హాల్, ఫంక్షన్ హాల్ వంటి ప్రజా ప్రయోజనాలకోసం ప్రజా కార్యక్రమాల కోసం వినియోగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రణీత్ ఆంటీలియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు రాజి రెడ్డి లతో పాటు కమ్యూనిటీ వాసులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి దయాకర్ రావు మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నాడు

ఎర్రబెల్లి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం 46వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ వస్కుల శంకర్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి దోపిడీదారుడు అంటూ చేసిన నిరాధారణమైన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు 46వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ వస్కుల శంకర్ తెలిపారు.ఎర్రబెల్లి దయాకర్ రావు దోపిడి గురించి మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు.ఎర్రబెల్లి చేసిన దోపిడీ గురించి ఇతర దేశాల్లో ఉన్న వ్యాపార వాటాల గురించి మా పాలకుర్తి ఆడబిడ్డ ఝాన్సీ రెడ్డి నోరు విప్పితే దయాకర్ రావు బయట కూడా తిరగరని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పై నిరాధారణమైన ఆరోపణలు చేసిన ఎర్రబెల్లి దయాకర్ రావు సీఎం రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రజల్లో ఉనికి కోల్పోయిన ఎర్రబెల్లి దయాకర్ రావు కేసీఆర్ మెప్పుకోసం సీఎం రేవంత్ రెడ్డి పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని రానున్న స్థానిక ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి దయాకర్ రావుకు రాజకీయ సన్యాసం ఇవ్వాలని వస్కుల శంకర్ నియోజకవర్గ ప్రజలను కోరారు.

# బీసీలకు 42 రిజర్వేషన్లు చారిత్రాత్మక నిర్ణయం

బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ క్యాసెట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో షాద్ నగర్ లో బీసీ మహాసభ విజయోత్సవాలు షాద్ నగర్, జూలై 12 (ప్రజా గొంతుక):



తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చరిత్రలో నిలిచిపోయే నిర్ణయమని బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ అన్నారు. శనివారం షాద్ నగర్ పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ సమీపంలో మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి, బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యాసెట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ %-% "బీసీలకు రాజకీయ ప్రాధాన్యత లభించేలా, స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ హక్కులు వాస్తవికమయ్యేలా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం బీసీ వర్గాలకు పెద్ద ఆపన్నహస్తంగా నిలుస్తుంది. ఇది బీసీ వర్గాల అభ్యున్నతికి దారి చూపే దిశగా ఎంతో కీలకమైన అడుగు" అని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్కు, షాద్ నగర్ ఏమ్మెల్యే,ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్కు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు క్యాసెట్ శ్రీనివాస్ మాట్లాడుతూ "చిరకాలంగా తాము ఎదురుచూస్తున్న రాజకీయ న్యాయం ఇప్పుడు జరిగిందన్న సంతృప్తి బీసీ వర్గాల్లో ఉంది. ప్రభుత్వానికి తమ నిద్రలేని పోరాటం తెలిసి, ఈ నిర్ణయం తీసుకోవడం ఆనందదాయకం. బీసీలకు ప్రాతినిధ్యం లభించడం వలన పాలనలో వారి పాత్ర మరింత బలపడుతుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ మహాసభ రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షుడు కే. కృష్ణాజి, రంగా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కోడిచర్ల యాదయ్య, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా భరత్, మాధవాచారి, వేణుగోపాల్, హైదరాబాద్ జిల్లాకు చెందిన జగన్ గౌడ్, నరేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు. జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం బీసీ వర్గాల్లో ఉత్సాహాన్ని నింపిందని, రానున్న రోజుల్లో బీసీ యువత రాజకీయంగా ముందుకు రావడానికి ఇది దిక్సూచి అవుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు.

# మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని కలిసిన బిఆర్ఎస్ నూతన గ్రామ కమిటీ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



మునుగోడు మాజీ శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని బిఆర్ఎస్ చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన మల్కాపురం గ్రామ కన్వీనర్ ముదిగొండ వెంకటేష్,కో కన్వీనర్ జొన్నగంటి గోపాల్,శిలువేరు వెంకటేష్,బోర్ర జంగారెడ్డి, మరియు సోషల్ మీడియా కన్వీనర్ గుర్రం శివకుమార్, మల్కాజ్గిరి శ్రీశైలం, మరియు యూత్ కన్వీనర్ చమట్లా పరమేష్,ప్రచార కార్యదర్శి రాచర్ల వెంకటేష్,శివ గౌడ్ లు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని కలిసి శాలువా కప్పి సన్మానించడం జరిగింది.నూతన కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ మమ్మలను ఎన్నిక చెసిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి ఈ ఎన్నికకు సహకరించిన మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే మల్కాపురం మాజీ సర్పంచ్ బొంతల ఓం ప్రకాష్ ను,ఈదూల వెంకటేష్ ను తదితరులను కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలో చేర్చుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పార్టీ వివిధ హెూదా గల నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు | చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 13 జులై 2025

## ట్రాక్టర్ ఓనర్స్, డ్రైవర్స్ సమస్య పరిష్కరించకుంటే మంత్రి పదవికి వివేక్ రాజీనామా చేయాలి

బి ఆర్ ఎస్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ రాజా రమేష్
ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్





మంచిర్యాల జిల్లా శనివారం చెన్నూర్ నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంచార్జి డాక్టర్ రాజా రమేష్ ట్రాక్టర్ డ్రైవర్స్ ఓనర్స్ సమ్మెకు సంఘీభావం తెలుపుతూ అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజల ఓట్లు దండుకొని మంత్రి పదవి అనుభవిస్తున్న గనుల శాఖ కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కనీసం సోయి లేకుండా అవగాహన లేకుండా ఇక్కడ ఏడు రోజుల నుండి ట్రాక్టర్ యజమానులు డ్రైవర్లు కార్మికులు సమ్మె చేస్తుంటే వచ్చి వీరి సమస్య ఏంటి అని మాట్లాడి పరిష్కరించాల్సిన బాధ్యత ఉండి కూడా రాకుండా ఉండడం నిజంగా సిగ్గుచేటు చర్యగా భావిస్తున్నామని ఎన్నిక సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఫ్రీగా ఇసుక ఇస్తా అన్న విషయాన్ని మర్చిపోయి కనీసం ఇల్లు కట్టుకోవడానికి కూడా ఇసుక లేకుండా చేస్తూ ఇక్కడ ఉన్న గోదావరిఖని ఇసుకను అంత హైదరాబాద్ కి తరలిస్తూ ఇటు దళారి వ్యవస్థను అటు కాంగ్రెస్ నాయకులను పెంచి పోషిస్తున్న మంత్రి వివేక్ వెంకట స్వామికి ఇది న్యాయమా అని ప్రశ్నించారు.రెండు రోజులలో సమ్మె చేస్తున్న ట్రాక్టర్ యాజమాన్యాల డ్రైవర్లు కార్మికుల సమస్యను పరిష్కరించకపోతే వీరందరితో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి వెళ్లి మీ కనసంధానములో జరుగుతున్నటువంటి ఇసుక రీచ్ ని ఇసుక లారీలని కొల్లగొడతామని హెచ్చరించారు. నీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే నీ నీతి నిజాయితీని నిరూపించుకోవాలంటే వెంటనే నియోజకవర్గనికి వచ్చి వీరి సమస్యని పరిష్కరించాలని కోరారు లేని యెడల నేను సమస్యలు పరిష్కరించలేను అని ఒప్పుకొని మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.నియోజకవర్గ వ్యాప్తంగా ఎవరికి ఏ సమస్య వచ్చినా టిఆర్ఎస్ పార్టీ అండదండగా ఉంటుంది సమస్య పరిష్కరించేంతవరకు నిన్ను నీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం వెంబడిస్తూనే ఉంటాం ఎన్ని కేసులు పెట్టిన వెనకాడే ప్రసక్తే లేదని అన్నారు. ఎన్నికల సమయంలో మీరు ఇస్తా అన్న హామీలను నెరవేర్చే దిశగా ప్రయాణించాలని యువతకు 45 వేల ఉద్యోగాలు ఇచ్చి ప్రతి మండలానికి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు పెట్టి మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. హైదరాబాద్ కె పరిమితం అవుతున్న నియోజకవర్గ ప్రజల సమస్యలను గాలికి వదిలేసిన విషయం ప్రజలకు అర్థమైందనీ కనీసం మీ పదవి పూర్తి అయ్యేలోపైన నియోజకవర్గానికి మేలు చేయాలని కోరారు. చెన్నూర్ నియోజకవర్గంలో ఉన్న గోదావరి ఇసుకను స్థానికులకు వచ్చేలా చూడాలని, ఇక్కడ ఉన్నటువంటి ట్రాక్టర్ డ్రైవర్లను కార్మికులను యజమానులను కాపాడాలని లేని ఎడల పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ముందుండి వాళ్లకు న్యాయం జరిగేంత వరకు వారికి తోడు ఉండి కోట్లాడుతాము అని హేచ్చరించారూఈ కార్యక్రమంలో చెన్నూరు పట్టణ వైస్ చైర్మన్ నవాజుద్దీన్, సీనియర్ నాయకులు సదబోయిన కృష్ణ, బడికేల సంపత్,మలేష్, చెన్నూరు మండల జడ్పిటిసి మోతే తిరుపతి, సమ్మిరెడ్డి, ఐతే సురేష్ రెడ్డి, కోటపల్లి వైస్ ఎంపీపీ వాళ్ల శ్రీనివాసరావు, చెన్నూరు పట్టణ మాజీ కౌన్సిలర్ రేవల్లి మహేష్, జోడు శంకర్, సురేష్ రెడ్డి, పెండ్యాల లక్మణ్, జోగందుల శ్రీను, మహేందర్, భారతి ,సత్యవతి, రాకేష్ గౌడ్, నయాబ్, ప్రశాంత్, రవీందర్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

## అర్హత కలిగిన వారికి తీవ్రమైన అన్యాయం జరిగింది... సిపిఎం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు








మధిర స్థానిక బోడెపుడి భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూఅర్హత కలిగిన లబ్ధిదారులకు తీవ్రమైన అన్యాయం జరిగింది గ్రామల ల్లో ఎంతమంది వికలాంగులకు వితంతువులకు ఒంటరి మహిళలకు ఇల్లు లేని పేదలకు రేకుల షెడ్డు వాళ్లకు ఇల్లు కేటాయించారో గ్రామ సభ పెట్టి చెప్పగలరా?మొదటి విడతలో పేదలకు ఇస్తామని పేదలకు మొండి చేయి చూపించడం ఏంటని ప్రశ్నించారు. లబ్ధిదారులను ఎంపిక చేయడంలో అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తే ఇందిరమ్మ గ్రామ కమిటీలు లబ్ధిదారులను ఎంపిక చేయడం ఏమిటని?ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుబాటులో ఉండాలి అలా కాకుండా లోన్లు కావాలన్నా రేషన్ కార్డు రావాలన్న ఇల్లు రావాలన్నా ప్రతి విషయంలో అధికార పార్టీ నాయకుల చుట్టూ ప్రజలు ప్రదక్షిణలు చేయాలా? ఈ పద్ధతి సరైంది కాదు వెంటనే గ్రామ సభలు నిర్వహించి ప్రజాస్వామ్య పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఇల్లు లేని పేదలకు తీవ్రమైన అన్యాయం జరిగింది. జరిగిన పొరపాట్లను సరిదిద్ది ప్రజలకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో మధిర నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో లబ్ధిదారుల కొరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మందా సైదులు పట్టణ కార్యదర్శి పడకంటి మురళి పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ సహకారంతో గాంధారి మైసమ్మ ముఖ ద్వారం ఏర్పాటు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్




మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ శనివారం మందమర్రి ఏరియా సింగరేణి సహకారంతో గాంధారి మైసమ్మ ఆలయం సమీపంలో కమిటీ సభ్యులు ముఖ ద్వారాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ..2004 సంవత్సరంలో బొక్కలగుట్ట హైవే రోడ్డు అనుకోని అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ చేయడం జరిగిందని అప్పటి నుండి ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు జరగడంలేదన్నారు. ఈ నెల 20న గాంధారి మైసమ్మ జాతర జరుగుతుందని భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో నిర్వహించే బోనాల జాతరకు సింగరేణి, ఫారెస్ట్ అధికారులతో పాటు క్యాతన్ పల్లి మున్సిపాలిటీ అధికారులు అన్ని రకాలుగా సహకారాలు అందిస్తున్నారని, ఈ సంవత్సరం కూడా భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గుర్తింపు సంఘం నాయకులు, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

## వివేక్ కి మంత్రి పదవి వచ్చిన సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ చేసినఆర్కేపికాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



రామకృష్ణాపూర్ శనివారం క్యాతన్ పల్లి మున్సిపాలిటీ 21 వార్డు మాజీ కౌన్సిలర్ పార్వతి విజయ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహంకాళి శ్రీనివాస్ మాట్లాడుతూ. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మంత్రి అయిన సందర్భంగా పట్టణంలోని పేద మహిళలకు చీరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. నియోజకవర్గం అభివృదే ధ్యేయంగా మంత్రి వివేక్ పని చేస్తున్నారని పేర్కొన్నారు. రైల్వే ఫ్లై ఓవర్ వంతెనపై త్వరలోనే లైటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, వంతెనకు ఇరువైపుల రోడ్డు విస్తరణకు కోటి యాబై లక్షల రూపాయల నిధులను మంత్రి వివేక్ మంజూరు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేల్పుల సత్యనారాయణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

ప్రజా గొంతుక//నర్సాపూర్ జులై12//



స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ లను బీసీ లకు కేటాయిస్తూ రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం పై హర్షం వ్యక్తం చేస్తూ మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణ క్యాంపు కార్యాలయంలో శని వారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలభి షేకం చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజీ రెడ్డి. ఈ సందర్భంగా ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మకంగా 42శాతం బిసి రిజర్వేషన్ లతో స్థానిక సంస్థల ఎన్నికల వైపు అడుగులు వేయడం సంతోషకరమైన విషయం అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ భారత్ జోడొ యాత్రలో చేసిన వాగ్దానం మేరకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ లు పెంచాలనే డిమాండు ను దేశంలో తొలిసారిగా తెలంగాణలోనే అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు.బిసి డిక్లరేషన్ బిసి లకు 42శాతం కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు మాట నిలబెట్టున్నమన్నారు.బిసి లకు 42శాతం రిజర్వేషన్ బిల్లు గురించి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి ,మంత్రి వర్గ సభ్యులందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షుడు రిజ్వన్,నర్సాపూర్ మాజీ ఎంపిపి జ్యోతి సురేష్ నాయక్,లలిత నర్సింగ్ నాయక్, హత్నూర మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ,నర్సాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశం తదితరులు పాల్గొన్నారు

## పేద ప్రజలపక్షాననిలబడేది కమ్యునిజమే

సాయుధ తెలంగాణ పోరాటంలో కమ్యూనిస్టుల ఎంతో పాత్ర కీలకం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు







తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్ ఈ సృష్టిలో మానవ మనుగడ ఉన్నంతవరకు కమ్యూనిజం సజీవంగా ఉంటుందని కమ్యూనిజనికి అంతం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కునంనేని సాంబశివరావు అన్నారు. సుమారు వంద సంవత్సరాల క్రితం ఉత్తరప్రదేశ్లోని కాన్ పూర్ లో 1924లో పురుడు పోసుకున్న కమ్యూనిజం వంద సంవత్సరాలు గడుస్తున్న సజీవంగా పేద ప్రజల తరఫున పోరాడుతూ పాలకు ప్రభుత్వాలను కనువిప్పు కలిగిస్తూ ప్రజా సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు సిపిఐ పార్టీ అని ఆయన అన్నారు. మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో జరిగిన సిపిఐ పార్టీ తిరుమలాయపాలెం మండల మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మొదట పార్టీ జెండాను ఆవిష్కరించి సీనియర్ నాయకులు స్వాతంత్ర సమరయోధులు సాయుధ తెలంగాణ పోరాట యోధులు చావా వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం జరిగిన మండల మహాసభలో సిపిఐ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దంతాల బాలరాజు అధ్యక్షతనలో ఆయన మాట్లాడుతూ ఈ సృష్టిలో మానవ మనుగడ ఉన్నంతవరకు కమ్యూనిజం సజీవంగా ఉంటుందని కమ్యూనిజానికి అంతం లేదని ప్రపంచ దేశాల్లో వందల సంవత్సరాలు సజీవంగా ఉన్న పార్టీ కమ్యూనిజం అని కమ్యూనిజం భావాలు కలిగిన వ్యక్తి తుది శ్వాస వరకు కమ్యూనిజం కోసం పోరాడుతాడని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిజాన్ని ప్రజలు కోరుకుంటున్నారని ప్రశ్నించే గొంతుక కమ్యూనిజం అని ఆయన తెలిపారు. బూర్జువ పార్టీలు ఎంత తొందరగా పుట్టుకొస్తాయో అంతే విధంగా అంతరించిపోతాయని భారత దేశంలో ఎన్నో పార్టీలు పుట్టుకొచ్చిన అన్ని పార్టీలు అంతరించి పోయిన నిలకడగా ఉంది కమ్యూనిజం అని అన్నారు. ఈ ప్రాంతంలో కొక్కిరేణి గ్రామానికి చెందిన చావా వెంకటేశ్వరరావు సాయుధ తెలంగాణ పోరాటంలో విరోచితంగా పోరాడి పేద ప్రజల పక్షాన నిలబడి దొరలాధీనంలో ఉన్న వందల ఎకరాల భూములను పేదలకు పంచిన ఘనత ఆయనకు ఉంటుందని పేద ప్రజల ఆశయ సాధన కోసం ఆయన ఎంతో కృషి చేశారని భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ఆయన ఎంతో పోరాడి దున్నేవాడికి భూమి కావాలని పోరాడి తుది శ్వాస వరకు నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడారు అని ఆయన అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. తిరుమలాయపాలెం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నూతన కమిటీ 30 మంది సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా బత్తుల రాధాకృష్ణ, సహాయ కార్యదర్శిగా చీమ రామకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్య మహమ్మద్ మౌలానా, జిల్లా కమిటీ సమితి సభ్యులు దండి సురేష్, పగిళ్ల వీరభద్రం, దంతాల బాలరాజు, బత్తుల రాధాకృష్ణ, చావా వెంకట్రావు, సోమనపల్లి కమలమ్మ, చీమ రామకృష్ణ, మల్లేపల్లి జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.




## చాకరి మెట్లలో వన మహోత్సవం కార్యక్రమం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జులై 12:

మెదక్ జిల్లా శివంపేట మండలం చిన్న గొట్టిముక్కుల గ్రామ సమీపంలోని గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన చాకరిమెట్ల సహకార ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద వనమోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాదాయ,అడవి శాఖ ఆధ్వర్యంలో మర్రి, రావి, మేడి, మొర్రి, గన్నేరు, మందారం, గులాబీ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ ఈవో శ్రీనివాస్, అటవీశాఖ అధికారులు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి

-పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నాం -గీసుగోండ మండలం కొనయమాకుల రైతు వేదిక యందు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి    ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):





గీసుగొండ మండలం కోనాయ మాకుల రైతు వేదిక యందు 15వ-16వ డివిజన్ మరియు గీసుగొండ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...సీఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మి ద్వారా ఇప్పటివరకు 4030 మంది లబ్ధిదారులకు 27 కోట్ల 63 లక్షల 72 వేల 700 రూపాయలు పంపిణీ చేసామన్నారు.పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిలుస్తుందని,అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.ఇప్పటివరకు 14 విడతలుగా పంపిణీ చేశామని,గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ వాళ్ళు అంటేనే సీఎంఆర్ఎఫ్-కళ్యాణ లక్ష్మి పక్కన పెట్టే వారిని,కాంగ్రెస్ ప్రభుత్వం లో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు.గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి తేడా గుర్తించాలని,గత ఉమ్మడి ఆంధ్ర పాలకుల కంటే ఎక్కువగా కల్వకుంట్ల ఫ్యామిలీ దోచుకున్నారన్నారు.బిఆర్ఎస్ నాయకులు బోగస్ మాటలతో నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని,బిఆర్ఎస్ కుటుంబం రాబందుల కుటుంబమని,రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలన్నారు.సోషల్ మీడియా వేదిక ద్వారా బిఆర్ఎస్,బిజెపి నాయకుల అసత్యపు ప్రచారాలను త్రిప్పి కొట్టాలని అన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షల తెలిపిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు

ఆర్. గణేష్ గుప్తాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన రాజమోని. రవీందర్ గౌడ్ ప్రజా గొంతుక / శంషాబాద్, జూలై 12:



"నా పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, జర్నలిస్ట్ మిత్రులు, సోషల్ మీడియా ద్వారా ప్రేమతో శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని రాజమోని. రవీందర్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-"ఈ రోజు నాకు మరపురాని గుర్తుగా నిలిచింది. వ్యక్తిగతంగా వచ్చి కలిసినవారికి, ఫోన్ ద్వారా మాట్లాడినవారికి, సోషల్ మీడియా వేదికగా మెసేజ్ చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు. మీ ఆశీర్వాదం, ప్రేమాభిమానాలు నాకు జీవితాంతం ప్రేరణగా నిలుస్తాయి. మీరు చూపించిన ఆప్యాయత నన్ను మరింత బాధ్యతతో పనిచేయడానికి ప్రేరేపిస్తోంది" అని పేర్కొన్నారు.ప్రత్యేకంగా ప్రతి సంవత్సరం ఫోన్ ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రేమను చాటుతున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆర్. గణేష్ గుప్తాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. "ఆయన ఆశీస్సులు ఎల్లప్పుడూ నాపై ఉండాలని కోరుకుంటున్నాను" అని ఆయన పేర్కొన్నారు.మీ అందరి ఆశీర్వాదం నాకు బలంగా నిలుస్తుంది. ప్రేమాభిమానాలకు మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు.



## దశదినకర్మకు బిజెపి నాయకుల బియ్యం అందజేత

ప్రజా గొంతుకవరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

గ్రేటర్ వరంగల్ 41వ డివిజన్ ఉర్సు-హరిజనవాడ వాస్తవ్యుడు కీర్తిశేషులు పోలేపాక గిరిబాబు అకాల మరణం చెందినాడు.వారి దశదినకర్మకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు బియ్యం ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు పోలేపాక జనార్ధన్,ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు మైదం వీరస్వామి మరియు మంద బాబురావు సీనియర్ బిజెపి నాయకులు,మైదం సుదర్శన్ తదితరులు పాల్గొనడం జరిగినది.

# థర్డ్ పార్టీ వ్యవస్థను రద్దు చేయాలి

ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలో ఔట్ సోర్సింగ్ ఇన్స్ ట్రాక్టర్ ఉపాధ్యాయులను సిఆర్టీలుగా గుర్తించాలి.హైదరాబాద్ ఇందిర పార్క్ దగ్గర ఔట్ సోర్సింగ్ రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు ధర్నా చేయడం జరిగింది.రాష్ట్ర అధ్యక్షులు సురేందర్,వికారాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్. కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):







ఔట్ సోర్సింగ్ రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ శాఖలలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, ముఖ్యంగా ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్న అకాడమీ ఇన్స్ ట్రాక్టర్ ఉపాధ్యాయుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని రాష్ట్ర అధ్యక్షులు సురేందర్,వికారాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ హైదరాబాద్ ఇందిర పార్క్ దగ్గర ఔట్ సోర్సింగ్ రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు ధర్నాలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు ఎంపి ఈటెల రాజేందర్, ఆర్.కృష్ణయ్య,బీజేపీ ఎమ్మెల్యేలు, రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు పాల్గొని ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పట్ల న్యాయం జరుగాలని ప్రభుత్వం పై విరుచుక పడ్డారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న ఆశ్రమ పాఠశాల అకాడమీ ఇన్స్ ట్రాక్టర్ ఉపాధ్యాయుల సమస్యలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తించి సిఆర్టిలుగా నియమించాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్లేన్ ఏరియాలో పని చేస్తున్న ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో గత 10 సంవత్సరాలనుండి పనిచేస్తున్న 339 మంది అకాడమిక్ ఇన్స్ ట్రక్టర్ ఉపాధ్యాయులను సిఆర్టిలుగా గుర్తించేలా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్పంచాలని అన్నారు. అదేవిధంగా ఆశ్రమ పాఠశాల అకాడమీ ఇన్స్ ట్రాక్టర్ ఉపాధ్యాయుల ఫైల్ ను కమిషనరుకు ప్రపోజల్ చేపిస్తూ, ఫైనాన్స్ డిపార్ట్మెంట్ అధికారులకు వివరించాలని అన్నారు.ముఖ్యంగా వేతనాల పెంపుదల విషయంలో మాకు సమాన పనికి సమాన వేతనం అందించేలా తగిన న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్య తీసుకోని న్యాయం చేయాలి అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అకాడమీక్ ఉపాధ్యాయులను సిఆర్టిలుగా గుర్తించి వెంటనే జిఓ నంబర్ 1327 ను పరిశీలించి దర్డ్ పార్టీ వ్యవస్థను రద్దు చేసి ఎలాంటి పీఫ్,ఇఎఫ్, జిఎస్టి కటింగ్ లేకుండా వేతనం అందించడంలో కృషి చేయాలని డిమాండ్ చేశారు.చాలి చాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకోలేక నానా అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.మా సేవలను వాడుకొని మమ్మల్ని ప్రభుత్వం శ్రమ దోపిడీకి గురిచేస్తుందని హెద్దెవా చేశారు.వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న ఆశ్రమ పాఠశాల అకాడమీ ఇన్స్ ట్రాక్టర్ ఉపాధ్యాయులు 339 మందిని సిఆర్టిలుగా గుర్తించాలని,జిఓ నం:60 ని అమలు చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల అకాడమీక్ ఉపాధ్యాయులు ఘంటసాల పెంటయ్య, నర్సిములు,పురుషోత్తం,వంశీ,బాలు నాయక్,తిరుపతి,రాజలింగం, మహిళ ఉపాధ్యాయులు,వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు,తదితరులు ఉన్నారు.

## ఎస్సీలకు రిజర్వేషన్ రాలేదు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూలై 12 :



మెదక్ జిల్లా శివంపేట మండలం రత్నాపూర్ గ్రామంలో సర్పంచ్,ఎంపీటీసీ స్థానాలకు ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మన్నే మహేష్ కోరారు. మహేష్ మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గ ఏర్పడినప్పటి నుండి తమ రత్నాపూర్ గ్రామంలో ఎస్సీలకు ఇప్పటివరకు రిజర్వేషన్ రాలేదని తెలిపారు. 2025-26 ఎన్నికల్లోనైనా తమకు అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది.

## చందానగర్,మియాపూర్,హాఫీజ్ పెట్ డివిజన్ లలో భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 12 (ప్రజాగొంతుక) :



ఎమ్మెల్యే- ఎస్ డి ఎఫ్ జలమండలి నిధులు రూ.2 కోట్ల15 లక్షల 50 వేల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణం పనులకు, మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పనులకు కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు. చందానగర్ డివిజన్ పరిధిలోని వేము కుంట, ఇందిరానగర్,సురక్ష ఎనక్లేవ్, శంకర్ నగర్,హుడా ఫేస్ 2, %భూా% నగర్ కాలనీలలో రూ. 1 ఒక కోటి 5 లక్షల రూపాయల అంచనా వ్యయంతో,మియాపూర్ డివిజన్ పరిధిలోని నాగార్జున ఎనక్లేవ్ కాలనీలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ రూ. 50 లక్షల రూపాయలతో, అదేవిధంగా హాఫీజ్పెట్ డివిజన్ పరిధిలోని నందిని నగర్, సాయి నగర్ కాలనీలలో కార్పొరేటర్లు పూజిత గౌడ్,జగదీశ్వర్ గౌడ్ లతో కలిసి రూ. 60 లక్షల 50 వేల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు మా కార్పొరేటర్లు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో ఈ రోజు వేము కుంట, ఇందిరానగర్,సురక్ష ఎనక్లేవ్, శంకర్ నగర్,హుడా ఫేస్ 2, %భూా% నగర్ కాలనీలలో శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు, అత్యవసరం ఉన్న చోట, నిత్యం పొంగుతున్న ప్రాంతలలోప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి గాని, కార్పొరేటర్ గార్ల దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని ఎమ్మెల్యే తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డిజిఎం నారాయణ, మేనేజర్లు సునీత, శిరీష మరియు నాయకులు కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 13 జులై 2025

# అభివృద్ధిని ధ్వంసం చేస్తున్న ఇసుక అక్రమ దందాపై చర్యలు చేపట్టాలి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఇసుక అక్రమ దందా కారణంగా చర్ల మండలంలో కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు, రహదారులు ధ్వంసం అవుతున్నాయని సిపిఎం పేర్కొన్నది. ఈ అక్రమ ఇసుక దందాపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్వయానా పరిశీలించి అక్రమ దందా అని అడ్డుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. బ్రహ్మాచారి, రేపాకుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు .బిఎస్ రామయ్య భవన్లో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. ఓవర్ లోడ్ తోటి ఇసుక లారీలు రహదారులను ధ్వంసం చేస్తున్నాయని పేర్కొన్నారు. కిలోమీటర్ల పొడవున గంటల కొద్ది ట్రాఫిక్ జామ్ అవుతుందని విపరీతంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి సమయంలో గానీ పగటిపూట గాని టూవీలర్ల మీద ప్రయాణించాలంటే ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని సిపిఎం పేర్కొన్నది ఈ ఇసుక దందా మూలంగా పశువులను సైతం తొక్కించుకొని వెళ్తున్నాయని ఇసుక లారీలు నడిచే రహదారి పక్కన ఉన్నటువంటి గ్రామాల ప్రజలు దుమ్ము దూలికి ఊపిరితిత్తుల జబ్బులకు గురవుతున్నారని సిపిఎం పేర్కొన్నది కనీసం అయినటువంటి ప్రమాణాలు కూడా పాటించకుండా కోట్ల రూపాయల ఇసుక అక్రమ దందా సాగుతుందని ఈ దందా మొత్తం అధికార పార్టీ కనుసనల్లోనే అధికార పార్టీ నాయకులే చేస్తున్నారని సిపిఎం విమర్శించింది ప్రజలు ఎన్నో సాధించుకున్నటువంటి రహదారులు బ్రిడ్జిలు వంతెనలు ఇసుక లారీల దెబ్బకు ధ్వంసం అవుతున్నాయని ఈ ఇసుక లారీల పుణ్యమే నేడు చర్ల వెంకటాపురానికి బస్సుల రాకపోకలు బంద్ అయ్యాయని దుమ్ముగూడెం మండలం తూర్పు వద్ద కల్వర్టు ధ్వంసం అయిపోయిందని ఎదర వద్ద వంతెన కూలిపోయిందని వీటన్నిటికీ కారణం ఇసుక లారీలను వీటి పైన కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది. అధికారులు స్పందించి చర్యలు చేపట్టకపోతే సిపిఎం పార్టీ ప్రత్యక్షంగా ఇసుక లారీలను అడ్డుకుంటుందని ఇసుక రాంపుల నిర్వహణ అక్రమాలపై ప్రత్యక్ష పోరాటం చేస్తామని సిపిఎం హెచ్చరించింది మండల కమిటీ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి మచ్చ రామారావు మండల కమిటీ సభ్యులు పొడుపు గంటి సమ్మక్క,బందెల చంటి,పామారు బాలాజీ, షారోని నాయకులు చింటూ తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మదాబాద్‌లో బీసీలకు 42% రిజర్వేషన్ ప్రకటన సందర్భంగా ఘనంగా సంబరాలు

మహమ్మదాబాద్, జులై 12 ప్రజా గొంతుక న్యూస్





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను ప్రకటించిన సందర్భంగా మహమ్మదాబాద్ మండలంలోని నంచర్ల గేట్ ఎక్స్ రోడ్‌లో ఘనంగా సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మరియు డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి గార్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ వారి చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం. నారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాలాభిషేకం, బాణసంచా కాల్చడం, ఉత్సాహభరితమైన వేడుకలు నిర్వహించడం జరిగింది. కేఎం. నారాయణ మాట్లాడుతూ, "బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాలలో వారికి న్యాయం జరిగేలా తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం సంతోషదాయకం మరియు బీసీ సామాజిక వర్గాలకు గొప్ప అవకాశాన్ని అందిస్తుంది," అని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు రిజర్వేషన్ ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం నారాయణ, మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా, కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు హెచ్. బాలముకుందం, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డి.విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఈసా బస్రావి, రహీం, మోహన్ నాయక్, భాషా నాయక్, మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మధు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనంతగుప్త, దశరథ్ గౌడ్, భీమయ్య, నరసింహారెడ్డి, వెంకట్ రాములు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు మరియు బీసీ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జమ్మికుంటలో వరుస దొంగతనాల తో భయపడుతున్న ప్రజలు...


నగల షాపుల చోరీ బంగారం వెండి అపహరణ... ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎసిపి మాధవి క్లూస్ టీం.. ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్



జమ్మికుంట పట్టణంలోని ధనాల కొండయ్య కాంప్లెక్స్ లో గల బ్రాండ్ కళ్యాణ్ జువెలర్స్ లో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గడ్డపారతో షాపు షట్టర్ తొలగించి షాపులో ఉన్న మూడు తులాల బంగారం నాలుగు కేజీల వెండిని అపహరించినట్లు షాప్ యజమాని భోగం వంశీకృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దొంగతనం జరిగిన స్థలాన్ని కరీంనగర్ క్లూస్ టీం ఇన్స్పెక్టర్ స్వర్ణ జ్యోతి తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఘటన స్థలానికి డాగ్ స్క్వాడ్ తో పాటు హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ వ్యాపారస్తులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని అనుమాన స్పదంగా ఎవరైనా వ్యక్తులు కనబడితే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాత్రిపూట పట్టణంలో మరింత బందోబస్తు పెంచుతామని తెలిపారు.

# నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటా

అభివృద్ధే మా లక్ష్యం! తులం బంగారం ఏమైంది..? హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్



నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయమని, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని హుజూరాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం ఇంటింటికీ మన కౌశిక్ అన్న కార్యక్రమం ద్వారా సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఆయన మాట్లాడారు.నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలవాలని, ఎవరికైనా సమస్య ఉంటే అది నా దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను,అని ఎమ్మెల్యే తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధిదారులకు కొంత ఆర్థిక ఉపశమనం కలుగుతుందని అన్నారు.కార్యకర్తలతో నిండిన బలమైన పార్టీ %-% బీఆర్ఎస్"బీఆర్ఎస్ కార్యకర్తలు ఎక్కడైనా కష్టాల్లో ఉంటే, వెంటనే అండగా నిలుస్తాం. పార్టీ కార్యకర్తలు మాత్రమే కాదు, వారి కుటుంబ సభ్యులు కూడా మాకు సమానంగా ముఖ్యమైనవారే," అని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా జమ్మికుంట మండలం మడిపెల్లి గ్రామానికి చెందిన వొల్లల రవి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ 2లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు.ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి తన పూర్తి మద్దతు ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు.వివిధ ప్రాంతాల్లో చెక్కుల పంపిణీ వివరాలు ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణం, మండలంలో మాచనపల్లి, జగ్గయ్యపల్లి, అంకుశాపూర్, కోరపల్లి, బిజ్జిగిరి షరీఫ్, వావిలాల, నగురం, నాగారం ఇల్లందకుంట మండలంలో రాచపల్లి, టేకుర్తి, మల్లివానిపల్లి, మల్యాల, లక్ష్మాజీపల్లి, కనగర్తి, ఇల్లంతకుంట గ్రామములలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.జమ్మికుంట టౌన్ ?6,20,000 విలువైన 19 చెక్కులు,జమ్మికుంట రూరల్ ?2,77,000 విలువైన 13 చెక్కులు,ఇల్లంతకుంట మండలం ?2,31,000 విలువైన 13 చెక్కులు,తులం బంగారం ఏమైంది..? కాంగ్రెస్‌పై కౌశిక్ రెడ్డి ధ్వజమెత్తుకాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారు:'తులం బంగారం ఇస్తామన్నారు, కానీ అమలు కాలేదు."“కాళేశ్వరం ప్రాజెక్టును నిలిపివేయడం వల్ల రైతులు సాగునీటి కొరతతో బాధపడుతున్నారు."“రైతు భరోసా అందరికి చేరటం లేదు."“ఉచిత బస్సుపై ప్రకటనలు చేశారుగానీ, బస్సుల సంఖ్య పెంచకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు."“ప్రజల సమస్యలపై మాట్లాడితే కేసులు, అరెస్టులు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పోరాటాల్ని అణచాలని చూస్తోంది. ప్రజలంతా మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు గట్టి బుద్ధి చెబుతారు."ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తక్కళ్లపెల్లి రాజేశ్వర్ రావు,పింగిళి రమేష్ ,సత్యనారాయణ రావు మనోహర్ రావు ,పొనగంటి సంపత్ ,తోట లక్ష్మణ్ ,తిరుపతి రావు పర్లపల్లి రమేష్ ఇల్లందకుంట మండలంలో సరిగొమ్ముల వెంకటేష్ ,చుక్క రంజిత్ ,పోడేటి రామస్వామి కొమురెల్లి ,కుమార్ ,అశోక్ ,మొగిలి, దిలీప్ రెడ్డి ,రాజు ,మహేందర్ రాకేష్ ,ఐలయ్య ,రామ్ స్వరణ్ రెడ్డి జమ్మికుంట మాజి కౌన్సిలర్లు దిలీప్ ,భాస్కర్ ,రమేష్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మల్యాల మండల బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధిగా అజారుద్దీన్

ప్రజా గొంతుక/మల్యాల

గంగాధర మండలం బురుగుపల్లి గ్రామంలో శనివారం చొప్పదండి మాజీ శాసనసభ్యులు రవిశంకర్ ముఖ్య నాయకుల సమావేశం లోమల్యాల మండల బిఆర్ఎస్ అధికార ప్రతినిధిగా మండల తాజా మాజీ కోఆప్షన్ అజారుద్దీన్ ను మండల అధికార ప్రతినిధిగా నియమించారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల బీ,ఆర్,ఎస్ అద్యక్షుడు జనగం శ్రీనివాస్ సింగిల్ విండో చైర్మన్ లు సాగర్ రావు, మధుసూదనారావు, మాజీ సర్పంచ్ లు బద్దం తిరుపతి రెడ్డి, రాంపూర్ సర్పంచ్ తిరుపతి రెడ్డి, కొమురయ్య, మాజీ ఎంపీటీసీ సామల దేవరాజాం, మాజీ ఎంపీపీ శ్రీలత, మండల తాజా మాజీ ప్రతినిధులు గ్రామశాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా అజరుద్దీన్ మాట్లాడు తన పై నమ్మకం తో అధికార ప్రతినిధిగా నియమించినందుకు మాజీ ఎమ్మెల్యే రవి శంకర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.




## ఏ నోటిఫికేషన్ వచ్చేనా సై అంటున్న అభ్యర్థులు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జులై 12:

ఉమ్మడి మెదక్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి మొదలైంది. మొదట మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు నిర్వహించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. మొదటగా ఏ నోటిఫికేషన్ వచ్చినా ఆషామహులు సై అంటున్నారు. పరిషత్ లో ఓడిపోతే మళ్ళీ పంచాయతీ బరిలో నిలుస్తామని చెబుతున్నారు. ఓడిపోయిన సానుభూతితో పాటు లోకల్ లో మరింత పట్టు సాధించే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం 230 ఎంపీటీసీలు,1631 గ్రామపంచాయతీలు ఉన్నాయి. విజయం ఎవరిని వరుస్తుందో, ఓటర్ మహాశయుల చేతుల అభ్యర్థుల భవితవ్యం ఉందని చెప్పవచ్చు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ను ప్రభుత్వం కల్పించడం పట్ల హర్షం

పిల్లల మర్రి కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల సందీప్ గౌడ్
ప్రజా గొంతుక న్యూస్, (జులై 12)సూర్యాపేట:



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ను స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ లో తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పిల్లలమర్రి కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల సందీప్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి వర్గానికి సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జీ రాం రెడ్డి దామోదర్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నిరూపితమైందన్నారు.గతంలో ఎన్నడు లేని విధంగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఏడాదిన్నర ప్రజా ప్రభుత్వం కులగణనతో పాటు, అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళ్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## త్రివేణి లో ఘనంగా జరిగిన ఎన్నికల ప్రక్రియ మరియు ఇన్వెస్టర్ సెర్మని

ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం

ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ఈరోజు హౌస్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులను నాలుగు రంగుల పేర్లతో అనగా చత్రపతి శివాజీ బ్లూ హౌస్, రాజరాజ నరేంద్ర గ్రీన్ హౌస్, శ్రీకృష్ణదేవరాయ రెడ్హౌస్, గణపతి దేవా ఎల్లో హౌస్ లాగా విభజిస్తారని ఈ ఈ హౌస్లలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు వారి హౌస్ లకు సంబంధించి లీడర్స్ ,కో - లీడర్స్, ట్రెజరర్ మొదలైన బాధ్యతలను నిర్వర్తించడానికి తమ తోటి విద్యార్థుల నుండి ఎంపిక చేసుకుంటారు. ఈ ఎంపిక ప్రక్రియ మాక్ పోలింగ్ లాగా నిర్వహిస్తామని ఇందులో ఆయా బాధ్యతలను స్వీకరించడానికి ముందుకు వచ్చిన విద్యార్థినీ విద్యార్థుల చేత ముందుగా నామినేషన్ ప్రక్రియ ఆ తర్వాత ఎన్నికల గుర్తు కేటాయింపు ఆపైన ప్రచారం ఇది పూర్తయిన తర్వాత ఎన్నికల ప్రక్రియ ఈ రకంగా ఒక ఎన్నిక ఏ విధంగా జరుగుతుందో విద్యార్థుల్లో అవగాహన తీసుకొస్తామని అన్నారు. ఎన్నికైన విద్యార్థు లు తమ తమ బాధ్యతల్లో సంవత్సరమంతా కొనసాగుతారని అన్నారు. ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులకు ఇన్వెస్టర్ సెర్మనీ ద్వారా వారి వారి బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు మాట్లాడుతూ ఈ ప్రక్రియ ఎన్నికల ప్రక్రియను పోలి ఉండడం మూలంగా విద్యార్థిని విద్యార్థులు ఎన్నికల ప్రక్రియ పట్ల అవగాహన పెంచుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## ఆర్థిక సహాయంలో మేము ముందు ఉంటామంటున్నజాంబవారసులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

ఖమ్మం జిల్లా చింతకాని మండలం పరిధిలోని చిన్నమండవ గ్రామంలో గత వారం క్రితం కాశిమల వెంకటి సుభద్రల కుమారులు నాగ గోపి, నంద కిషోర్ ఇద్దరు మున్నేరులో పడి చనిపోవడం జరిగింది ... ఇద్దరు ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములు కావటం మరియు ఆ కుటుంబ యొక్క ఆర్థిక పరిస్థితి తెలుసుకొని , చిన్నమండవ గ్రామానికి చెందిన మాదిగ సోదరులంతా కలిసి సహాయం చేద్దామని నిర్ణయించుకుని సుమారుగా 15,500 రూపాయలను తమ వంతుగా కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ (మాదిగ సోదరులు) పాల్గొన్నారు.

## మియాపూర్ లో నీటి సంపులో పడి బాలుడి మృతి

శేరిలింగంపల్లి ప్రతినిధి జులై 12 (ప్రజాగొంతుక) : నీటి సంపులో పడి ఓ బాలుడు(4) మృతి చెందిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మియాపూర్ లోని హాఫీజ్‌పేట్ మార్తాండ నగర్ కాలనీలో శ్రీను, నీల దంపతుల నాలుగేళ్ల కుమారుడు అభి ఇంటి పరిసరాల్లో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు జులై 12న నీటి సంపులో పడి మృతి చెందాడు. కూలి పనుల కోసం ఉదయాన్నే ఇంటి నుంచి వెళ్లిన తల్లిదండ్రులు తమ కుమారుడి మరణ వార్త విని కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఇంటి యజమాన్యం నిర్లక్ష్యం వల్లే తమ కుమారుడు ప్రాణాలు కోల్పోయాడని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యత.

రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర పాల్గొని అనంతరం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రానున్న సంస్థాగత ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపులో మహిళల పాత్ర కీలకమని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42శాతం ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించడం చారిత్రాత్మకమని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నిడితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తుందని గుర్తు చేశారు. జీఎస్టీ పేరుతో ప్రధాని మోడీ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ ప్రజా వ్యతిరేక పాలన నిర్వహిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపులో మహిళలు ముందుండాలని సూచించారు. అనంతరం కుడ కుడ లోని వేములకొండ ప్రేమలత నివాసంలో సన్నబియ్యం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ లు వేముల కొండ పద్మ, బోయినపల్లి రేఖ, బోధ లక్ష్మమ్మ, కావ్య శ్రీ ,పావని , ఊట్కూరి దివ్య, మహిళ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు..

ప్రజాగొంతుక న్యూస్
గుర్రంపోడు..

నడిచిన నానుడి బాగుకై
నడి సముద్రాన్ని తలపించే
నిజాము నిక్కచ్చి ధోరణులను
నిర్ణయాలను వెలిబుచ్చే
అంతరంగాల పరమార్థాన్ని
సాంకేతికతను సరిదిద్దిన
ఆస్తుల సాక్ష్యం అంతరంగం

బోసిపోయిన భావ్యం తెలవని
భాగ్యనగరం భవిష్యత్తుని
బలంగా మలిచిన తీరులు
నీటి ఆధారిత అంశాలను
నిలబెట్టిన తీరు పుస్తకమే
పూర్వపరాల పుట్టలు అద్వితీయమే
అమోఘమైన పదం స్వల్పమే

రాజులకు రాజ్యాంతరాలను
రారాజులైన పౌరుల బాగోగులను
భవిష్యత్తు పునర్నిర్మానాన్ని
పౌరుల పాయింట్ల పట్టికను
వివరించిన విపులీకరించిన
వివరణ పట్టాల కింద రైలు
ప్రయాణించే మార్గం తెలిపిన


నవాబుల నుదుట ఉన్న
నిక్కచ్చి నిర్ణయాల ఉదంతం
ఉత్పన్నమయ్యే ఊరూరా నిలిచే
ఆస్తుల అంతస్తులు నిలిపిన
మనుషుల ఆగమ్య గోచరణ

అంతిమ పరంపరలకు విలువ
ఇచ్చిన
మతాల మర్మం మనుషుల ధర్మం
దాచిపెట్టని దాసోహానికి నీళ్లు
కాలువలు పారించిన నిజాంసాగర్

బస్తీల బాగుకై బాటలు వేసిన
నిండుకుండల నిలిపిన నిక్కచ్చి
నేటికీ నిలయమైన నిలువెత్తు
రిజర్వాయర్ల కారణాలను
కలబోతగా కల్లోలం సృష్టించే
కవాతుల సునామీ సృష్టించే
సుదీర్ఘపు ఆలోచన సచ్చరిత్రను
ముందుంచిన నవాబుల జంగ్

తెలంగాణ తవ్విన చరిత్ర
గొప్పల ప్రాధాన్యాలను పేర్చిన
ఇంజనీర్ల ఇష్టాలను గుర్తించిన
రాష్ట్ర ఇంజనీర్ల రోజును
బహుదూరపు సంకేతాలకు బలం
నవాబ్జాంగ్ బహుదూర్ గారి
జన్మదిన జరుపుకుంటున్న
ఇంజనీర్లు అందరికీ తెలంగాణ
రాష్ట్ర ఇంజనీర్ దినోత్సవం..

ఇట్లు,
రేఖల ప్రభాకర్
డి ఈ ఈ



## తనపైఫోన్‌టాపింగ్‌చేపించినసూత్రధారి జగదీష్ రెడ్డే

ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడిన జగదీష్ రెడ్డి శాసనసభ్యత్వాన్ని రద్దు చేయాలి ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్, బీసీ జెఏసి రాష్ట్ర సమన్వయకర్త వట్టే జానయ్య యాదవ్ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట ప్రతినిధి:



తన ఫోన్ ట్యాపింగ్ సూత్రధారి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డే నని, వెంటనే ప్రభుత్వం అతని శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ సమన్వయ కర్త వట్టె జానయ్య యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ మీద రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ అధికారులు ఈ నెల 14 వ తేదీన వచ్చి వాంగ్మూలం ఇవ్వాలని సమాచారం ఇచ్చిందని,ఆ రోజు అన్ని ఆధారాలు సిట్ కు తెలియజేస్తానని అన్నారు. బీసీ నాయకుల ఎదుగుదలను జగదీష్ రెడ్డి జీర్ణించుకోలేదని అందుకే తనని అణచివేయడానికి 60 కి పైగా అక్రమ కేసులు పెట్టి, తన ఫోన్, అనుచరుల ఫోన్లన్నీ జగదీష్ రెడ్డి ఫోన్ ట్యాప్ చేయించి పోలీసులను అడ్డం పెట్టుకుని ఎన్నికల ముందు తనతో పాటు అనుచరులను అడుగడుగున వెంబడించి తన వెంట రానీయకుండా అజ్ఞాతంలో ఉండేలా తీవ్ర ఇబ్బందులు మానసిక క్షోభకు గురి చేశాడని ఆక్షేపించారు. జగదీష్ రెడ్డికి శిక్ష పడేంత వరకు తన పోరాటం ఆగదని చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో అభివృద్ధి పేరుతో అడ్డగోలు దోపిడీకి జగదీష్ రెడ్డి పాల్పడ్డాడని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అక్రమ కేసులు నమోదు చేపించిన జగదీశ్ రెడ్డి తో చర్చకు సిద్ధమని అభివృద్ధి ముసుగులో వేలకోట్ల రూపాయలు సంపాదించిన మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే పై ప్రభుత్వం సిట్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పులు ఎత్తిచూపితే మీడియాపై దాడుల సంస్కృతికి తెరలేపుతున్నారని అన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా దోచుకున్నారన్నారు. 99 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలని అణచివేసే తత్వం జగదీష్ రెడ్డిదని వెల్లడించారు. రాజ్యాంగ విలువలను కాపాడకుండా హక్కులను కాలరాచే విధంగా వ్యవహరించాడని చెప్పారు. మూడు పర్యాయాలు గెలిచిన జగదీష్ రెడ్డి మొదటి పర్యాయం తెలంగాణ వాదంతో గెలిచాడని, మిగతా రెండు పర్యాయాలు పోలీసులు, అధికారుల అండలతో గెలిచాడని అన్నారు. తనను జైల్లో పెట్టి పీడియాక్టు కేసు నమోదు చేసి ఖతం చేయాలని కుట్రలు పన్నాడని అన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్, కుంభం నాగరాజు,వల్లాల సైదులు యాదవ్,కుంభం వెంకన్న, మీర్ అక్బర్,సుంకర బోయిన రాజు,బొల్లె సైదులు, పెద్దబోయిన జానకిరాములు,ఆవుల అంజయ్య యాదవ్,సూపర్ సైదులు,ఉప్పల మల్లయ్య కడంపెల్ల చంద్రయ్య,లింగాల సైదులు ,ముక్కాల లింగయ్య, బోడ పట్ల మధు గౌడ్, వట్యాల శేఖర్, ఉపేందర్, చింతకాయల జానయ్య,వల్లాల బుచ్చయ్య యాదవ్,ఆవుదొడ్డి శ్రీకాంత్,చింత సైదులు, గుంటూరు విజయ్,వట్టె లింగరాజు యాదవ్, ఉప్పునూతల కోటేష్, ఉప్పల మల్లయ్య,దాసరి కిరణ్, బంగారి అనిల్, మంద లింగరాజు, ఒరే కవిత,దాసరి నగేష్, పవన్, గణేష్,ఏర్పుల రాజు, మహేష్,సుమన్,జడల నాగరాజ్, ధరావత్ రాజు, మాలోత్ నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు

## వంటగదినిర్మాణానికినిధులుమంజూరు చేయించాలి

ప్రజా గొంతుక ప్రతినిధి //కాల్వ శ్రీరాంపూర్ (మేడిద రవీందర్ రెడ్డి)



కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వంటగది నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య వినతిపత్రం అందజేశారు. శనివారం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రెండు తరగతి గదుల నిర్మాణానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు శంకుస్థాపన చేశారు. ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రెండు తరగతి గదుల నిర్మాణానికి ఇటీవల రూ.20 లక్షలు మంజూరైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పాఠశాల భవనాలను త్వరగా పూర్తి చేసి, అందులో తరగతులు నిర్వహించే నిమిత్తం ఆయన ఈ నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య పిల్లల సౌకర్యార్థం పాఠశాలలో వంటగది నిర్మాణం, ఒక తరగతి గదితో పాటు మూత్రశాలలు, మరుగుదొడ్ల మరమ్మత్తులు చేయించాలని, ఆయా ప్రాంతాల్లో టైల్స్ వేయించాలని, ప్రహరి గోడ ఎత్తు పెంచుటకు, పాఠశాల పక్కనే 150 మీటర్ల మురుగు కాలువ(సైడ్ డ్రెయిన్) నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇవే అంశాలపై గ్రామస్తులు, పిల్లల తల్లిదండ్రులు కూడా ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. పాఠశాలలో పిల్లలకు కావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ పాఠశాలకు అవసరమైన అన్ని పనులు చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, ముష్క మధుకర్, కూస సతీష్, తిరుపతి, రామన్న, ఎంఈఓ సిరిమల్ల మహేష్, ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఇతర నాయకులు, గ్రామస్తులు, పలువురు పాల్గొన్నారు.

## జనగామ శాసనసభ్యులు పల్లా ను పరామర్శించిన టీజేయు జిల్లా అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్



ప్రజా గొంతుక : జనగామ

శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి నీ మోహినాబాద్ ఫామ్ హౌస్ లో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జనగామ జిల్లా అధ్యక్షులు బుస రమేష్ యాదవ్ పరామర్శించడం జరిగింది, పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే కోలుకుంటానని ఆగస్టు 15న నియోజకవర్గంలో అడుగు పెడతానని జనగామ అభివృద్ధికి ఎప్పుడు తోడ్పడుతానని ఇప్పుడు నా ప్రజల బాగవులే నాకు ముఖ్యమని అన్నారు జులై 7న తెలంగాణ జర్నలిస్టు యూనియన్ తరిగొప్పుల మండల కేంద్రంలో ఉచిత నోటు పుస్తకాల పంపిణీ విజయవంతంగా చేశారని నేను ఆరోగ్యంగా ఉంటే టీజేయు మాకు ఆహ్వానం పంపించినందుకు అంత మంచి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల మధ్యలో గడిపే వాడనని జర్నలిస్టు సంఘాలు జర్నలిస్టు సమస్యలే కాకుండా విద్యార్థులకు ఉపయోగపడే ఇంత మంచి కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు ఇంత మంచి కార్యక్రమం విజయవంతం చేసిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ సభ్యుల అందరికీ ధన్యవాదాలు తెలిపారు, మీ జర్నలిస్టుల శ్రేయస్సుకు ఎప్పుడు నేను తోడ్పడుతూ నా సహాయ సహకారాలు అందిస్తా అన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 13 జులై 2025

# బీసీ రిజర్వేషన్ పై బీజేపీ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి

## రేవంత్ సర్కార్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం అభినందనీయం



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో బీసీలకు రాజకీయాల్లో, ఉద్యోగ అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్ కలిస్తూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టడం చారిత్రాత్మక నిర్ణయమని,రాష్ట్ర క్యాబినెట్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం అభినందనీయమని బచ్చన్నపేట మండల సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం వారు మాట్లాడుతూ.. రేవంత్ సర్కార్ బీసీల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లును ఆమోదింపజేశారన్నారు. బీసీ రిజర్వేషన్‌పై బీజేపీ ఎంపీలు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి బిల్లు ఆమోదం పొందేందుకు కృషి చేసి బీసీలపై తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నిరూపితమైందన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందన్నారు. బీసీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

# బీసీలకు 42 శాంతం రిజర్వేషన్స్ హర్షనీయం

రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్.
కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



స్థానిక ఎన్నికలలో బీసీలకు 42 శాంతం రిజర్వేషన్స్ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కలిపించడం హర్షనీయమని రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ తీసుకురావడం రాష్ట్ర క్యాబినెట్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,రాష్ట్ర మంత్రివర్యులకు,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డికి,రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ వర్గాల ద్వారా ప్రత్యేకంగా రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం అని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. బచ్చన్నపేట మండలం, చిన్న రామచర్ల గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు అయిన దూదేకుల షహన్ కు మంజూరైన 60 వేల చెక్కును జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డిపార్టీ ఆఫీస్ వద్ద వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని, వారి క్షేమం కోసమే అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందుతుంటే టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓర్వలేక పోతున్నారని, రానున్న ఎన్నికల్లో ప్రజలు వారికి బుద్ధి చెప్తారని తెలియజేశారు. లిఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, మాజీ సర్పంచ్ పిన్నింటి బాపురెడ్డి, కళ్లెం రమేష్ తదితరులు పాల్గొన్నారు

### కొలీవింగ్ హాస్టల్స్ పై చర్యలు తీసుకోవాలని ఇబ్రహీంపట్నం

# ఏసిపి కెపివి రాజు బీజేవైఎం నేతల ఫిర్యాదు




ప్రజా గొంతుక ప్రతినిధి ఆదిభట్ల:రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో గల హాస్టల్స్ లో విష సంస్కృతిని ప్రోత్సహించే లాగా కోలీవింగ్ పద్ధతి పెట్టడం వలన ఆదిభట్ల ,ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలు, యువత చెడిపోయే అవకాశం ఉందని, అలాంటి హాస్టల్స్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఏసిపి కేపీవి రాజుకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్, బీజేపీ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు గోదల శేఖర్ రెడ్ , రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆడెపు రాఘవేంద్ర , బీజేవైఎం ఆదిభట్ల అధ్యక్షులు వినయ్, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బీరప్ప , బీజేవైఎం జిల్లా కార్యదర్శి విజయ్ రజక్, బీజేవైఎం జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ శశిధర్ రెడ్డి,బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా అన్నెపు ప్రభు

## కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్న నూతన అధ్యక్షుడు







శంషాబాద్, జూలై 13 (ప్రజా గొంతుక ):రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడిగా శంషాబాద్‌కు చెందిన అన్నెపు ప్రభు ముదిరాజు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా ఆదివారం శంషాబాద్‌మండల కేంద్రంలో ఘనంగా సన్మాన కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి, రాష్ట్ర స్థాయి నేత మల్లేశ్, జిల్లా సీనియర్ నాయకులు శంకరయ్య, బాబురావు, రాజేందర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, అరుణ్ కుమార్, గిలక రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ “శంషాబాద్ పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతోంది. భవన నిర్మాణ రంగం విస్తరిస్తున్న క్రమంలో కార్మికుల సంఖ్య పెరుగుతోంది. ఈ తరుణంలో అనుభవజ్ఞుడైన ప్రభువుకు అధ్యక్ష బాధ్యతలు రావడం శుభపరిణామం” అని పేర్కొన్నారు. నర్రగిరి మాట్లాడుతూ “అన్నెపు ప్రభు కార్మిక సంఘంలో ఎన్నో పోరాటాల్లో పాల్గొన్నవారు. పదవిలోకి వచ్చాక మరింత సమర్థంగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని నమ్మకం ఉంది” అన్నారు. నూతన అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజు మాట్లాడుతూ “నాపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు. కార్మికుల హక్కుల కోసం నిత్యం పోరాడతాను. సంఘాన్ని బలోపేతం చేయడం నా ప్రధాన లక్ష్యం. జిల్లాలో ఎక్కడైనా కార్మికుడికి న్యాయం జరగకపోతే నేనే ముందుంటాను” అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వందలాది కార్మికులు, స్థానిక నాయకులు పాల్గొని, నూతన అధ్యక్షుడిని ఘనంగా సన్మానించారు.